





సోమవారం 06.10.2025

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 170 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# అమరావతిపైనే ఆయన ధ్యాస... విశ్వ నగరమే ఆయన శ్వాస ...!





## బాబు సంకల్పానికి పునాదిపడి పదేళ్లు
## సాకార దిశగా ఆంధ్ర ప్రజల కల
## వేగంగా.2028 నాటికి తొలిదశ పనులు పూర్తి
## అమరావతి నిర్మాణానికి కేంద్రం సహకారం
## అమరావతి రూపకల్పనకు సీఆర్డీఏ ప్లాన్
## మూడు రాజధానుల పేరుతో అమరావతి ధ్వంసం

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** అమరావతి రాజధాని కి పునాది పడి 10 ఏళ్లు అవుతోంది. ఇన్నేళ్లు గడిచినా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్ని అడ్డంకులు ఎవరైనా అమరావతి నిర్మించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. అందుకు తగ్గట్టుగానే కేంద్రం నుంచి అమరావతి ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయించుకోవడంలో చంద్రబాబు చాలా వరకు సక్సెస్అయ్యారనటకంలో ఎలాంటి సందేహం లేదు. కేంద్ర ప్రభుత్వం కూడా అమరావతి నిర్మాణం పై సానుకూలంగా నిధులు ఇవ్వటంలో ప్రాధాన్యత ఇస్తోంది.తొలి దశ పనుల్లో వేగం పెరిగింది. 2028 నాటికి పూర్తి చేసేందుకు సీఆర్డీఏ కసరత్తు చేస్తోంది.

అమరావతి రాజధాని కి తొలుత భారత ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేసినప్పుడు ఎలాంటి పట్టుదలతో సీఎం. పనిచేశారో ఇప్పుడు కూడా అదే పట్టుదలతో రాజధాని నిర్మాణానికి ఆయన కంకణం కట్టుకున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు అమరావతి నిర్లక్ష్యానికి గురై చిద్రమైపోయింది మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జనసేన, బిజెపి తో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి వచ్చాక మళ్లీ అమరావతి రాజధాని తెరపైకి వచ్చింది. ఈసారి నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్నారు. ఇప్పటికే రాజధాని ప్రాంతంలో కొన్ని పనులు వేగంగా సాగుతున్నాయి. వైకాపా ప్రభుత్వం హయాంలో వైయస్ జగన్ మూడు రాజధానుల పేరుతో రాజధాని అమరావతికి చుక్కలు చూపించారు. ఆ 2015 నుంచి 2019 వరకు తెదేపా హయాంలో చేసిన పనులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి.

కొన్ని విషయాల్లో ఎందుకు అలా జరుగుతుంది అంటే జవాబు ఎవరూ చెప్పలేరు. ఊహలకే వదిలేయాలి. అలాంటిదే ఏపీలో అమరావతి రాజధాని వ్యవహారం. అమరావతి రాజధాని ఎపుడు పూర్తి అవుతుంది అంటే కూటమి పాలకులు మిగతా 2లో...

## తిరుపతిలో భక్త కనకదాస పీఠం ఏర్పాటు

- **రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



**తిరుపతి(జర్నలిస్ట్ ఫైల్) :** ప్రఖ్యాతగాంచిన తిరుపతి పట్టణంలో భక్త కనకదాస పీఠం ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత వెల్లడించారు. పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో భక్త కనకదాస విగ్రహాన్ని కర్నాటక బీజేపీ నాయకులు రేవణ్ణ, ఎంపీలు బీకే పార్థసారథి, బస్తిపాటి నాగరాజుతో కలిసి మంత్రి సవిత ఆదివారం ఆవిష్కరించారు. మిగతా 2లో...

## అందరి ఆమోదంతోనే ఎయిర్పోర్ట్




**పలాస(జర్నలిస్ట్ ఫైల్) :** మందస మండలంలో ప్రతిపాదిత విమానాశ్రయం నిర్మాణానికి అందరి ఆమోదయోగ్యంతోనే ముందడుగు వేస్తామని, అపోహలను నమ్మకుండా పూర్తి విశ్వాసంతో సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పై పలాస రైల్వే ఫంక్షన్ హాల్లో ఆదివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి తో కలిసి ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. మిగతా 2లో...

## నకిలీ మద్యాన్ని ఉపేక్షించం



- **ప్రజల ప్రాణాలకు చేటు చేసే నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపండి**
- **ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులపై కఠిన చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశం**
- **నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్న సీఎం**


**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ప్రజల ప్రాణాలకు చేటు చేసే నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశించారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువులో నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. నకిలీ మద్యం వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఎన్ఫోర్సుమెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్‌తో ఆదివారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఇందులో భాగంగా ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంపై అధికారులు ముఖ్యమంత్రికి వివరాలు తెలిపారు. ములకలచెరువులో జరిపిన ఎక్సైజ్ శాఖ తనిఖీల్లో ముందుగా కొందరు వ్యక్తులు మిగతా 2లో...

## దివ్య క్షేత్రంగా శ్రీశైలం



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థానాన్ని సమగ్రమైన మాస్టర్ ప్లాన్ తో దివ్య క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. ఏటా లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నందున వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే ప్రణాళికలపై దేవాదాయ, అటవీశాఖ అధికారులతో సీఎం చర్చించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో శ్రీశైలం దేవాలయ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయశాఖ, అటవీ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. జ్యోతిర్లింగం, శక్తి పీఠం రెండూ కలిగిన దివ్య క్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీశైలం ఆలయ సమగ్రాభివృద్ధి పై సీఎం చర్చించారు. తిరుమల తరహాలోనే శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ సహా దేశవ్యాప్తంగా వేర్వేరు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ క్షేత్రానికి వస్తున్న నేపథ్యంలో రద్దీకి తగ్గట్టు వారికి సౌకర్యాలు కల్పించాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. మిగతా 2లో...

## వయో వృద్ధుల శ్రీవారి దర్శనంపై దుష్ప్రచారం నమ్మొద్దు



**తిరుపతి(జర్నలిస్ట్ ఫైల్) :** వయో వృద్ధుల దర్శనంపై జరుగుతోన్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం మరో సారి విజ్ఞప్తి చేసింది. ఈ దర్శనంపై తప్పుదోవ పట్టించేలా సామాజిక మాధ్యమాల్లో గత కొంతకాలంగా చక్కర్లు కొడుతున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ మేరకు టీటీడీ ఓ ప్రకటన విడుదల చేసింది.

తిరుమల తిరుపతి దేవస్థానం తెలిపిన వివరాల ప్రకారం అసలు వాస్తవం ఏమిటంటే " రోజూ 1000 మంది వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం టీటీడీ మూడు నెలల ముందుగానే ఆన్‌లైన్ కోటాను విడుదల చేస్తుంది. టికెట్ పొందిన వ్యక్తికి రూ.50 లడ్డూ ఉచితంగా ఇస్తుంది. తిరుమల నంబి ఆలయానికి ఆనుకొని ఉన్న సీనియర్ సిటిజన్/పీహెచ్‌సీ లైన్ ద్వారా రోజూ మధ్యాహ్నం 3 గంటలకు శ్రీవారి దర్శనానికి వారిని అనుమతిస్తారు" అని మిగతా 2లో...

## 600 మంది విద్యార్థినులకు అస్వస్థత.. ప్రిన్సిపల్, ఏఎన్ ఎం సస్పెన్షన్



**పార్వతీపురం(జర్నలిస్ట్ ఫైల్) :** పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం బాలికల ఆశ్రమ పాఠశాలలో 600 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ఇద్దరు మృతి చెందగా.. పలువురి పరిస్థితి తీవ్రంగా ఉంది. మిగతా 2లో...

## మంత్రి నిమ్మల చొరవతో దివ్యాంగుడుకి ఇంటి స్థలం



**యలమంచిలి(జర్నలిస్ట్ ఫైల్) :** మంత్రి నిమ్మల రామానాయుడు మంచి మనసును గురించి వేరే చెప్పక్కర్లేదు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్న అయినా స్టేలే వేరు. ప్రతి నిత్యం ప్రజల్లో ఉంటారు. అవసరమైతే సైకిల్ తొక్కుకుం టూ వెళ్లిపోతారు. ప్రజా సమస్యలు తెలుసుకుని పోరాటం చేశారు. ఆయన చేసే సహాయాలపైనా ప్రత్యేకంగా ప్రస్తావించనవసరంలేదు. తాజాగా ఆయన చేసిన సహాయం ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసింది. తాము కూడా ఇలాంటి సాయం చేయాలనే భావన కలిస్తోంది. మిగతా 2లో...

## 'పీహెచ్‌సీ వైద్యుల సంఘం'లో చీలిక!



ఉన్నతాధికారులతో చర్చిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

- అడ్డగోలు ఆందోళనలు చేస్తున్నారంటూ నేతలపై వైద్యుల తిరుగుబాటు
- పీజీ మెడికల్ ఇన్-సర్వీస్ కోటా పెంపుపై గత కొద్ది రోజులుగా 'పీహెచ్సీ వైద్యుల సంఘం' ఆందోళన
- సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం ...ఈ ఏడాదికి 20% సీట్లు కేటాయింపునకు ప్రభుత్వ అంగీకారం
- అయినా 2030 వరకు కొనసాగించేలా హామీ ఇస్తేనే ఆందోళనలు విరమిస్తామని వెల్లడి
- ప్రభుత్వం ఇంత సానుకూలంగా స్పందించినా... ఇంకా ఆందోళనల కొనసాగింపు ఎందుకని వైద్యుల అసంతృప్తి
- 'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘాన్ని' ఆశ్రయించిన అసంతృప్త వైద్యులు
- ప్రభుత్వం స్పందన చాలా సమంజసంగానే ఉందని అభిప్రాయపడ్డ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం

8 లో

# అమరావతి పైనే ఆయన ధ్యాస... విశ్వ నగరమే ఆయన శ్వాస..!

(మొదటి పేజీ తరువాయి)

మొదటి దశ 2028 నాటికి పూర్తి చేయాలని అనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. అదే జరిగితే ఎంతో మేలు జరిగినట్లే అని అంటున్నారు. అయితే అమరావతి రాజధాని విషయంలో ఏమి జరిగింది, ఏమి జరగబోతోంది అన్నది కూడా చాలా ఆసక్తికరమైన వ్యవహారమే అని భావించాలి

**దసరా ముహూర్తం** : రాష్ట్ర రాజధాని అమరావతికి పునాది విజయదశమి నాటికి దశాబ్ద కాలం నిండింది. అంటే పదేళ్ల కాలం పూర్తయింది. 2015 అక్టోబర్ 22న అంటే ఆ రోజున విజయదశమి వచ్చింది. ఆనాడు అమరావతి రాజధానికి ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఆనాడు కేంద్ర మంత్రి హోదాలో ఎం వెంకయ్యనాయుడు హాజరయ్యారు. అలాగే పలువురు కేంద్ర మంత్రులు వచ్చారు ఇక పొరుగున ఉన్న తెలంగాణా నుంచి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా హాజరయ్యారు. చాలా అంగరంగ వైభవంగా ఏపీ రాజధానికి శ్రీకారం చుట్టారు. అది మొదలు అమరావతి రాజధాని మీద అయిదు కోట్ల జనాలు ఆశలు మోసులు గా చేసుకుని వేచి చూస్తున్నారు. అయితే 2019 సార్వత్రిక ఎన్నికల్లో అప్పుడు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఓటమిపాలయింది. దీంతో అధికారంలోకి వచ్చిన వైకాపా అమరావతి రాజధానిని పూర్తిగా వ్యతిరేకించింది. పునాదికి చెంచా మట్టి వేయలేదు. ఇటుకతో గోడ కట్టలేదు. ఉన్న నిర్మాణాలనే పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కొన్ని నిర్మాణాలను విధ్వంసం చేసింది. మూడు రాజధానుల జెండాను భుజాన వేసుకొని ప్రచారం చేసింది. ఇలా అమరావతి రాజధాని



గత ఐదేళ్లలో పూర్తిగా విధ్వంసానికి గురి అయింది. గతంలో విధానాలను చూస్తే

**మూడున్నరేళ్ళ అధికారం** : ఇక అమరావతి రాజధానికి శంకుస్థాపన చేశాక మూడున్నరేళ్ళ పాటు తెలుగుదేశం ప్రభుత్వమే అధికారంలో ఉంది. 2019 జూన్ లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వైసీపీ ప్రభుత్వం తొలి ఆరు నెలల పాటు అమరావతి గురించి ఏమీ మాట్లాడలేదు సరిగ్గా 2019 డిసెంబర్ లో జరిగిన శీతాకాల సమావేశంలో మూడు రాజధానుల ప్రతిపాదనతో అందరికీ షాక్ తినిపించింది. ఆ తరువాత అమరావతి రాజధాని రైతుల ఆందోళనలు కోర్టు కేసులు ఉద్యమాలు ఇలా అనేక విధాలుగా కాలం గడచిపోయింది ఈ మధ్యలో అమరావతి రాజధాని విషయంలో రాజకీయం పూర్తిగా చేరి అసలు ఆ వైపు కూడా చూసే పరిస్థితి కనిపించలేదు

**వస్తూనే జోరుతో** : ఇక 2024 ఎన్నికల్లో టీడీపీ కూటమి కట్టి అధికారంలోకి వచ్చింది. వస్తూనే అమరావతి రాజధాని విషయంలో జోరు పెంచింది. వివిధ రకాల ఏజెన్సీల వద్ద నుంచి రుణాలను తీసుకుని వచ్చింది. అమరావతి పునర్నిర్మాణం పనులకు మరోసారి ఈ ఏడాది ఏప్రిల్ లో ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. దాంతో ప్రస్తుతం పనులు అయితే జరుగుతున్నాయి. అయితే అమరావతి ప్రాజెక్టు పూర్తిగా ఎపుడు అవుతుంది అన్నది మాత్రం చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే అమరావతి రాజధాని 33 వేల ఎకరాలను విస్తరించి ఉంది. అన్నీ ఒకేసారి రావు. అంతా ఒకేసారి జరగదు.

**దశల వారీగానే** : అమరావతి విషయంలో చూసుకుంటే దశల వారీగానే నిర్మాణం పనులు అవుతాయని అంటున్నారు. తొలిదశలో ప్రభుత్వ భవనాలు ఉద్యోగుల నివాసాలు ఇతరత్ర పూర్తి చేస్తారు. అంతే కాదు ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు ఇచ్చిన భూములలో వారి కార్యకలాపాలు పూర్తి చేసేందుకు కూడా తదుపరి దశలలో ఉంటుంది. ఇక పెట్టుబడులను తీసుకుని వచ్చి అమరావతిలో సంస్థలను స్థాపించేది మరో దశలో ఉంటుంది. మౌలిక సదుపాయాల కల్పన అన్నది కూడా ప్రతీ దశలోనూ ఉంటుంది. దానిని చేయాల్సిన బృహత్తర బాధ్యత ప్రభుత్వం మీదనే ఉంటుంది. ఇది భారీ నిధులతో పాటు ఇతరత్రా అంశాల మీద ఆధారపడి ఉంటుందటంలో అతిశయోక్తి లేదు.

మరో వైపు చూస్తే తాము ఇచ్చిన భూములకు బదులుగా కమర్షియల్ ప్లాట్స్, అలాగే రెసిడెన్షియల్ ప్లాట్స్ ఇవ్వాలని రైతులు కోరుతున్నారు పదేళ్ళు అయినా వారి కలలు అలాగే ఉండిపోయాయి. అయితే వారికి పూర్తి న్యాయం జరగాలని డిమాండ్ అయితే ఉంది. తాజాగా బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి అసెంబ్లీలో అమరావతి రైతుల గురించి ప్రస్తావించారు. మొత్తం మీద అమరావతికి శ్రీకారం చుట్టిన తరువాత ఇది పదవ విజయదశమిగా అంతా గుర్తు చేసుకుంటున్నారు. మరి అమరావతి రాజధాని పూర్తి అయి అందరి కళ్ళలో ఇళ్ళలో దసరా ఎపుడు వస్తుంది అన్నదే అంతా ఆలోచిస్తున్నారు. దాని కోసమే ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, నారాయణ తదితరులు అమరావతి రాజధానిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. సి ఆర్ డి ఏ దూకుడు పెంచింది. త్వరిత గతిన పనులు చేసేందుకు శ్రీకారం చుట్టాడు. అంతేకాకుండా అమరావతిలో పలు సంస్థలను ఏర్పాటు చేసి, పారిశ్రామిక హబ్ గా నిర్మించేందుకు తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. మరి కూటమి ప్రభుత్వం భావిస్తున్నట్లు 2028 నాటికి అమరావతిలో ఎన్ని పనులు పూర్తవుతాయో వేచి చూడాల్సిందే.

# నకిలీ మద్యాన్ని ఉపేక్షించం



(మొదటి పేజీ తరువాయి)

నకిలీ మద్యం బాటిళ్లతో పట్టుబడ్డారని..., వారిని విచారించి సేకరించిన సమాచారం అధారంగా ములకలచెరువు గ్రామంలో సోదాలు నిర్వహించామని అధికారులు సీఎంకు వివరించారు. ములకలచెరువు సమీపంలోని కదిరినత్తునికోట గ్రామంలో నిర్వహించిన తనిఖీల్లో నకిలీ మద్యం తయారీ కేంద్రం బయటపడిందని అధికారులు సీఎంకు తెలియజేశారు. నకిలీ మద్యం తయారు చేస్తున్న 14 మందిని గుర్తించి 10 మందిని అరెస్టు చేశామని అధికారులు తెలిపారు. అలాగే, ఫేక్ లేబుల్స్, వివిధ బ్రాండ్ల నకిలీ మద్యం బాటిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఎ1గా అద్దేపల్లి జనార్ధన్ రావు అనే వ్యక్తిని గుర్తించామని అతనికి విజయవాడలో ఒక బార్ లైసెన్సు ఉందని ముఖ్యమంత్రికి తెలిపారు. నకిలీ మద్యం దందాకు ములకలచెరువుకు వచ్చాడని తెలిపారు. ఇక్కడ తయారైన మద్యాన్ని పెద్దతిప్పసముద్రంలోని ఆంధ్రా వైన్స్, ములకలచెరువులోని రాక్ స్టార్ వైన్స్‌లో విక్రయించినట్టు తెలిపారు. ఈ నకిలీ మద్యం తయారీలో ఇతనే ప్రధాన నిందితుడని, తమిళనాడుకు చెందిన నలుగురు వ్యక్తులను, ఒడిశాకు చెందిన వారిని కూడా నియమించుకున్నాడని తెలిపారు. నకిలీ మద్యం సరఫరాకు ఓ డ్రైవర్‌ను కూడా నియమించుకున్నట్టు వివరించారు. అద్దేపల్లి జనార్ధన్ రావు సూచనల మేరకు నకిలీ మద్యం తయారు చేస్తున్న అంశాన్ని మిగతా నిందితులు అంగీకరించారని సీఎంకు తెలియజేశారు. నకిలీ మద్యాన్ని విక్రయించిన రాక్ స్టార్ లైసెన్స్ టి రాజేష్ అనే వ్యక్తి పేరిట ఉందని, రాజేష్‌కు సంబంధించిన వాహనంలోనే నకిలీ మద్యం రవాణా చేస్తుంటే తాము పట్టుకున్నట్టు తెలిపారు. రెండు వైన్ షాపులపైన సోదాలు నిర్వహించి, సీజ్ చేశామని తెలిపారు. ప్రధాన నిందితుడు జనార్ధన్ రావు ప్రస్తుతం విదేశాల్లో ఉన్నట్టు గుర్తించామని అధికారులు వివరించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నామని ఎక్సైజ్ అధికారులు సీఎంకు తెలిపారు. స్థానిక నాయకుడు జయచంద్రారెడ్డి పాత్రపై కూడా సమగ్ర విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఒక ప్రణాళికతో అద్దేపల్లి జనార్ధన్ రావు ఏర్పాటు చేసిన ఈ లిక్కర్ తయారీ కేంద్రానికి కొందరు స్థానికుల సహకారం కూడా ఉన్నట్టు గుర్తించామని అధికారులు వివరించారు. ఏ1 జనార్ధన్ రావు, ఏ2 కొట్టారాజు, ఏ5 పి రాజేష్, ఏ12 కె శ్రీనివాసరావులును అరెస్టు చేయాల్సి ఉందని అధికారులు వివరించారు. ఆర్థిక లావాదేవీలతో పాటు నకిలీ మద్యాన్ని ఎక్కడెక్కడకు సరఫరా చేశారన్న అంశాన్ని లోతుగా దర్యాప్తు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ దీనిపై అన్ని

# దివ్య క్షేత్రంగా శ్రీశైలం

(మొదటి పేజీ తరువాయి)

దేవాలయ అభివృద్ధి కోసం 2 వేల హెక్టార్ల అటవీ భూమిని దేవాదాయశాఖకు కేటాయించేలా కేంద్ర అటవీ మంత్రిత్వశాఖకు విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. అలాగే ఈ నెల 16 తేదీన ప్రధాని మోదీ శ్రీశైల మల్లిఖార్జున స్వామిని దర్శించు కొనేందుకు శ్రీశైలం రానున్న దృష్ట్యా ఆయనతో ఆలయ అభివృద్ధిపై చర్చించాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. శ్రీశైల క్షేత్రానికి జాతీయ రహదారులను సైతం అనుసంధానించేలా ప్రణాళికలు చేయాలని సీఎం సూచించారు. డోర్నాల, సుండిపెంట, ఈగలపెంట తదితర ప్రాంతాల సమీపంలో ఉన్న జాతీయ రహదారులను దేవాలయానికి కనెక్టు చేసేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆధ్యాత్మికంగా పర్యాటక ప్రాంతంగా, పర్యావరణ పరంగా శ్రీశైలాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ భక్తుల సంఖ్య ఏటేటా పెరుగుతున్న కారణంగా ఆలయ సమగ్ర అభివృద్ధికి సత్వర చర్యలు అవసరమని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున భక్తులు వస్తున్న నేపథ్యంలో సౌకర్యాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న శబరిమల లాంటి దేవాలయాల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను అధ్యయనం చేసి శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేద్దామని డిప్యూటీ సీఎం ప్రతిపాదించారు.

**రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవాలయంగా శ్రీశైలం అభివృద్ధి:** రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలన్నీ అటవీ, గిరులపైనే ఉన్నాయని వారసత్వంగా వచ్చిన ఈ ఆలయాలను అభివృద్ధి చేసుకోవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తిరుమల తర్వాత అతిపెద్ద ఆలయంగా శ్రీశైలం అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా భక్తులకు విస్తృతమైన సౌకర్యాలను కల్పించాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం శ్రీశైలంలో సరైన పార్కింగ్ సదుపాయాలు కూడా లేవని అన్నారు. భూమి అందుబాటులో లేకపోతే పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు సరైన సౌకర్యాలను కల్పించలేమని.. ఈ నేపథ్యంలో అధికారుల బృందం ఢిల్లీ వెళ్లి అటవీ మంత్రిత్వశాఖకు ఈ అంశాలను వివరించాలని సూచించారు. ఆయా ఆలయాల పరిసర ప్రాంతాల్లో ఉన్న అటవీ ప్రాంతాలను కూడా రాష్ట్రప్రభుత్వం సంరక్షిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. పచ్చదనం పెంపు, అటవీ ప్రాంతాల అభివృద్ధిపై ఇప్పటికే కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సమాన స్థాయిలో చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శ్రీశైలం పులుల అభయారణ్యంలో పులుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని దీనికి ఓ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం అటవీశాఖ అధికారులను ఆదేశించారు.

# తిరుపతిలో భక్త కనకదాస పీఠం ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, నీతి నిజాయితీకి కురుబలు నిలువెత్తు నిదర్శనమన్నారు. కురుబల అభివృద్ధికి టీడీపీ అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అన్న ఎన్టీఆర్ బీసీలకు రాజకీయ వెన్నుదన్నుగా నిలిచారన్నారు. కురుబలకు రాజకీయ ప్రాధాన్యమిచ్చారన్నారు. కురుబ సామాజిక వర్గానికి చెందిన సంజీవరెడ్డి గారి రామచంద్రారెడ్డికి ఎమ్మెల్యేగా, మంత్రిగా అవకాశమిచ్చారన్నారు. టీడీపీ ప్రభుత్వాల ప్రోత్సాహంతో రామచంద్రారెడ్డి 14 శాఖలకు మంత్రిగా పనిచేశారన్నారు. తర్వాత ఎంపీ బీకే పార్థసారథికి కూడా టీడీపీ రాజకీయ అండ అందించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కురుబలకు చెందిన ఇద్దరు ఎంపీలుగా, తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలందిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కురుబలకు అండగా నిలిచిందన్నారు. విద్యతోనే కురుబల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తిరుపతిలో భక్త కనకదాస పీఠం ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. ఇదే విషయమై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి సవిత వెల్లడించారు. కురుబల ఆర్థికాభివృద్ధికి గొర్రెలు, మేకల ఫాం యూనిట్లు అందజేయనున్నట్లు తెలిపారు. గొర్రెలు, మేకలకు ఇన్స్యూరెన్స్ సౌకర్యం కూడా కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. సద్గురు నిరంజన మహానంద స్వామీ, కురుబ సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వయో వృద్ధుల శ్రీవారి దర్శనంపై దుష్ప్రచారం నమ్మొద్దు

(మొదటి పేజీ తరువాయి)




తిరుమల తిరుపతి దేనస్థానం స్పష్టం చేసింది. అందువల్ల సామాజిక మాధ్యమాల్లో ప్రసారమయ్యే తప్పుడు వార్తలు, వదంతులను నమ్మొద్దని టీటీడీ విజ్ఞప్తి చేసింది. సరైన సమాచారం కోసం భక్తులు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ www.tirumala.org, https://ttdevasthanams.ap.gov.inను మాత్రమే సంప్రదించాలని అధికారులు భక్తులను కోరారు.

**అది టీటీడీ రహదారి కాదు** : తిరుమల వెళ్తున్న భక్తులకు మందుబాబులు నరకం చూపిస్తున్నారంటూ జరుగుతోన్న ప్రచారాన్ని సైతం తిరుమల తిరుపతి దేవస్థానం ఖండించింది. అలిపిరి మెట్ల మార్గం వద్ద మద్యం తాగి మత్తులో మందుబాబులు ఆ సీసాలను పగులగొట్టి వేశారంటూ కొందరు అవాస్తవ ప్రచారం చేస్తున్నారని తెలిపింది. అలిపిరి నుంచి రుయా ఆస్పత్రికి వెళ్లే మార్గంలో కొందరు ఆకతాయిలు పగిలిన గాజు సీసా ముక్కలు రోడ్డుపై విసిరి వేశారని తెలిపింది. వాస్తవానికి అది తిరుమల తిరుపతి దేవస్థాన రహదారి కాదని పేర్కొంది. అయినా కొందరు అలిపిరి మెట్ల మార్గం వద్ద భక్తులకు ఇబ్బంది అని వక్రీకరిస్తున్నారని మండిపడింది. ఇలాంటి అసత్య వార్తలను నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా తప్పుడు వార్తల్ని ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది.

**గతంలోనూ ఇలాంటి ప్రచారాలు** : ఇదిలా ఉండగా మరోవైపు తిరుమలలో ఆఫ్‌లైన్‌లో ఇస్తోన్న శ్రీవాణి దర్శన టికెట్లు మిగిలిపోయాయంటూ సోషల్‌మీడియాలో కొందరు చేస్తోన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని తిరుమల తిరుపతి దేవస్థానం గతంలోనే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. వాస్తవానికి ఆన్‌లైన్‌లో 500 టికెట్లు, తిరుపతి ఎయిర్‌పోర్టులో 200 టికెట్లు అందుబాటులో ఉండగా ఎప్పటికప్పుడు భక్తులు వాటిని బుక్ చేసుకుంటున్నారని తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసిన విషయం విదితమే. తిరుమల దర్శనం టికెట్ల పేరిట మోసాలు గురించి వివరాల కోసం కింద ఇచ్చిన లింక్? ద్వారా పూర్తి వార్తను చదివి తెలుసుకోండి.

# నేడు స్వచ్ఛతా అవార్డులు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛతా అవార్డులు ప్రదానం చేయనున్నారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాల్లో ఉత్తమ పనితీరు కనపరిచిన సంస్థలు, వ్యక్తులు, ప్రభుత్వ శాఖలకు ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రేపు సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న స్వచ్ఛాంధ్ర అవార్డుల కార్యక్రమంలో భాగంగా వీటిని అందించనున్నారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ స్వచ్ఛతను పాటించటంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలకు అవార్డులు సీఎం చేతుల మీదుగా అందచేయనున్నారు. మొత్తం 21 కేటగిరీల్లో రాష్ట్రస్థాయిలో 69 అవార్డులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రదానం చేయనున్నారు. జిల్లా స్థాయిలో 1,257 అవార్డులు విజేతలకు అందించనున్నారు. స్వచ్ఛ మునిసిపాలిటీలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ స్కూల్స్, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమల కేటగిరీల్లో ఈ అవార్డులు ఇవ్వనున్నారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు గానూ రాష్ట్ర స్థాయిలో 6 మున్సిపాలిటీలు, 6 గ్రామ పంచాయతీలు ఎంపికయ్యాయి. మంగళగిరి –తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, తాడిపత్రి, బొబ్బిలి, పలమనేరు, ఆత్మకూరు, కుప్పం మున్సిపాలిటీలు సీఎం చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నాయి. స్వచ్ఛ గ్రామ పంచాయితీలుగా ఎంపికైన అనకాపల్లి జిల్లా చౌడువాడ, ప్రకాశం జిల్లా ఆర్‌ఎల్ పురం, కోనసీమలోని లోల్ల, కృష్ణా జిల్లాలోని చల్లపల్లి, కడప జిల్లాలోని చెన్నూరు, చిత్తూరు జిల్లాలోని కనమకులపల్లె సీఎం చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నాయి. స్వచ్ఛతకు పెద్దపీట వేసిన పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, స్వయం సహాయక సంఘాలకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు అవార్డులు అందించనున్నారు.

## 7న విజయవాడ ధర్నాకు తరలిరండి: కర్నూలు జిల్లా ఫ్యాప్టో పిలుపు

**కర్నూలు(జర్నలిస్ట్ ఫైల్)** : రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఫ్యాప్టో ఆధ్వర్యంలో అక్టోబర్ 7న విజయవాడలో నిర్వహించనున్న ధర్నా విజయవంతం చేయాలని కర్నూలు జిల్లా ఫ్యాప్టో నాయకులు పిలుపునిచ్చారు. నేటి సాయంత్రం జిల్లా ఫ్యాప్టో చైర్మన్ సేవాలాల్ నాయక్ అధ్యక్షతన జిల్లా ఫ్యాప్టో నాయకులతో ఆన్‌లైన్ సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్ర ఫ్యాప్టో కో–చైర్మన్ కాకి ప్రకాష్ రావు మాట్లాడుతూ, ఫ్యాప్టోకు చెందిన అన్ని సంఘాలు సమన్వయంతో పనిచేసి, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో విజయవాడ ధర్నాకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

యుటీఎఫ్ జిల్లా నాయకుడు నవీన్ పాటిల్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా యుటీఎఫ్ సభ్యులు స్వచ్ఛందంగా ధర్నాకు కదులుతున్నారని తెలిపారు. మండల స్థాయిలో పాల్గొనడం కోసం ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఎస్టీయూ నాయకుడు గోకారి మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయులు, ఉద్యోగులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అందుకే ఈ ధర్నా ద్వారా ఉపాధ్యాయుల ఆవేదనను వినిపించాల్సిన అవసరం ఉందన్నారు.

ఏపిటిఎఫ్ 1938 అధ్యక్షుడు ఇస్మాయిల్ మాట్లాడుతూ, సరెండర్ లీవ్ బకాయిలు, డిఎ బకాయిలు మరియు అన్ని ఆర్థిక అంశాలను పెండింగ్‌లో ఉంచిన ప్రభుత్వంలో చలనం తెప్పించాలంటే ఈ విజయవాడ ధర్నా విజయవంతం కావాలని అన్నారు. ఏపిటిఎఫ్ 257 నాయకుడు రంగన్న మాట్లాడుతూ, బోధనేతర పనులు తగ్గించి బోధనకు అవకాశం ఇవ్వమని ఉపాధ్యాయులు ఆడిగే పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు.

ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ భాస్కర్ మాట్లాడుతూ, కారుణ్య నియామకాలు చేపట్టడంలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందని, ఈ ధర్నాతో ప్రభుత్వాన్ని కదిలించాలని పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయ సంఘం నాయకుడు హుస్సేన్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధానోపాధ్యాయులు ధర్నాకు పూర్తి మద్దతు ఇస్తున్నారని, పాఠశాలల్లో 50 శాతం సిబ్బందికి సెలవులు మంజూరు చేస్తామని తెలిపారు.

డిటిఎఫ్ నాయకుడు వెంకట్రాముడు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా డిటిఎఫ్ సభ్యులు, మద్దతుదారులు అందరూ ధర్నాలో పాల్గొంటారని తెలిపారు.

ఈ సమావేశంలో రవికుమార్ (యుటీఎఫ్), జనార్ధన్ (ఎస్టీయూ), నాగరాజు (ఏపిటిఎఫ్ 257), మరియానందం (ఏపిటిఎఫ్ 1938), మధుసూదన రెడ్డి (ఆప్టా), నారాయణ (ప్రధానోపాధ్యాయ సంఘం), తిమ్మప్ప (డిటిఎఫ్), నందీశ్వరుడు (బిటిఎ), లక్ష్మయ్య (పిఇటి అసోసియేషన్) మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

అందరూ కలిసి కర్నూలు జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల సభ్యులు అక్టోబర్ 7న విజయవాడలో జరగనున్న ఫ్యాప్టో ధర్నాకు తరలివచ్చి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అందరి ఆమోదంతోనే ఎయిర్పోర్ట్

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విమానాశ్రయం నిర్మాణం వలన అనుసంధానంగా పరిశ్రమలు, మౌలిక వసతులు అభివృద్ధి చెందుతాయని, ఈ ప్రాంతం అభివృద్ధి చెంది భావితరాల భవిష్యత్తుకు బంగారబాట వేయవచ్చని తెలిపారు. ఎయిర్పోర్ట్ల నిర్మాణం వలన పొల్యూషన్ ప్రభావం ఉంటుందన అపోహలు సృష్టిస్తున్నారని, అపోహలను నమ్మి ఆందోళన చెందవద్దని అటువంటి పరిస్థితులు ఎక్కడా లేవని అన్నారు. సంతబొమ్మాలి మండలం మూలపేట పోర్టు నిర్మాణం వల్ల తక్కువ ధరలు పలికిన భూములు ప్రస్తుత భూముల ధర ఆకాశానికి అంటాయన్నారు. వెనుకబడిన జిల్లా పేరును రూపుమాపడానికి ఇటువంటి ప్రతిష్టాత్మక ఏర్పోర్ట్ నిర్మాణ ప్రాజెక్టును అందరూ ఏకతాటిగా స్వాగతించాల్సిన అవసరం ఉందన్నారు. రెవిన్యూ అధికారులు బృందాలుగా గ్రామాలకు వస్తారని ఎయిర్పోర్ట్ ప్రాజెక్టుకు ఎంత భూమి అవసరం, ప్రభుత్వ భూమి, ప్రైవేటు భూమి ఎంత ఉన్నది క్షేత్రస్థాయిలో ప్రాథమిక అంచనాకి సర్వే నిర్వహిస్తారని ప్రజలు సహకరించాలని కోరారు. సర్వే అనంతరం ప్రణాళికాబద్ధంగా ఎంత మేర భూముల అవసరమో గ్రామ సభలో నిర్వహించి అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. ఏ ఒక్కరికి అన్యాయం చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎయిర్పోర్ట్ నిర్మాణం వలన ఏ గ్రామం కూడా పోవడం లేదని, ఆందోళన చందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. 2013 భూ చట్టం ప్రకారం రైతుల నుండి భూసేకరణ చేయడం జరుగుతుందని, ప్రజాభిప్రాయాలను తెలుసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు వీలైనంత లబ్ధి చేకూరే విధంగా కృషి చేస్తామన్నారు.

## మంత్రి నిమ్మల చొరవతో దివ్యాంగుడుకి ఇంటి స్థలం



(మొదటి పేజీ తరువాయి)

మంత్రి రామానాయుడు గతంలో యలమంచిలి గ్రామంలో పర్యటించారు. ఆ సమయంలో విజయలక్ష్మి అనే మహిళ ఇంటికి వెళ్లారు. ఆ కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి సమస్యను తెలుసుకున్నారు. అయితే అక్కడ ఉన్న దివ్యాంగుడు సాయిని చూసి చలించిపోయారు. తమకు ఇంటి స్థలం పట్టా ఇప్పించాలని విజయలక్ష్మి కుటుంబం కోరింది. దీంతో మంత్రి రామానాయుడు ఇప్పిస్తానని చెప్పారు.

ఆ హామీని మంత్రి నిమ్మల రామానాయుడు తాజాగా నెరవేర్చారు. ఇంటి స్థలం పట్టాను విజయలక్ష్మి కుటుంబానికి అందజేశారు. ఇంటి నిర్మాణ మంజూరుతో పాటు తాను కొంత సాయం చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఆ ఫ్యామిలీ సంతోషం వ్యక్తం చేశారు.

## 600 మంది విద్యార్థినులకు అస్వస్థత.. ప్రిన్సిపల్, ఏఎన్ ఎం సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం విద్యార్థినులందరికి విశాఖ కేజీహెచ్‌తో పాటు పలు ఆస్పత్రుల్లో వైద్యం అందిస్తున్నారు. పచ్చ కామెర్లతో విద్యార్థినులందరూ బాధపడుతున్నారు. దసరా సెలవులు తర్వాత తిరిగి వచ్చిన విద్యార్థినులకు జ్వరం, వాంతులు, విరేచనాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. విద్యార్థినుల రక్త నమూనాల ద్వారా పచ్చ కామెర్లు వచ్చినట్లు తేలింది.

కాగా పాఠశాలలో నీళ్లు తాగడం వల్లే అస్వస్థతకు గురైనట్లు నిర్ధారణ అయింది. మంత్రి గుమ్మడి సుధారాణి విద్యార్థినులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అయితే ఈ ఘటనపై ప్రభుత్వం సీరియస్ అయింది. పాఠశాల ప్రిన్సిపల్ అనురాధతో పాటు %ూచీవీ%పై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ ఘటనపై కమిటీని ఏర్పాటు చేసింది. నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

## పోషకాల గని పుట్టగొడుగులు



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** వర్షాకాలంలో అరుదుగా లభించే నాటు(దేశవాళీ) పుట్టగొడుగులను చూస్తే కొంతమందికి నోట్లో నీళ్లు ఊరుతా యి. వీటిని ఒకసారి తిన్నవారు ఎంత ధర అయినా వెచ్చించేందుకు వెనకాడరంటే దీని రుచి ఏంటో అర్థం చేసుకోవచ్చు. నాటు పుట్టగొడుగులను ఈ సీజన్‌లో పల్లెల నుంచి తీసుకొచ్చి పట్టణాల్లో విక్రయిస్తుంటారు. గుంటూరు నగరం లో మార్కెట్, బుడంపాడు బైపాస్ వద్ద. ఎనిమిది నుంచి పది వరకు ఉన్న చిన్నవి కట్టగట్టి రూ.వందకు అమ్ముతున్నారు. పల్లెల్లో పొలం గట్లు, పుట్టలు, పంటల వ్యర్థాలు కుప్పగా పోసిన చోట్ల తవ్వితే ఇవి కనిపిస్తాయి. వీటిలో బీ2, బీ3, బీ5 విటమిన్లతో పాటు పోషకాలు అధికంగా ఉంటాయి. కొవ్వు శాతం తక్కువగా ఉండి నీటిశాతం ఎక్కువగా ఉంటుంది. 'తెల్లగా ఉన్న పుట్టగొడుగులు తినేందుకు పనికి వస్తాయి. వేర్వేరు రంగుల్లో ఉన్నవి మాత్రం తినకూడదు' అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. . ఎరుపు రంగు చుక్కలు ఉన్నా, కోసిన తర్వాత నీలం రంగులోకి మారినా తినకూడదన్నారు.

## రాష్ట్రం పలుచోట్ల పిడుగులు పడే అవకాశం



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** ఏపీలోని పలు జిల్లాల్లో రానున్న మూడు గంటల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించింది. విజయనగరం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి, కోనసీమ, గుంటూరు, పల్నాడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన అధికారులు.. ఆయా జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఎవరూ చెట్ల కింద ఉండొద్దని సూచించారు.

మరోవైపు, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆయా జిల్లాల్లో కొన్ని చోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలకు అవకాశం ఉందని తెలిపారు. ఈదురు గాలులు సైతం వీచే అవకాశం ఉందని పేర్కొంటూ ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.

## ఇద్దరు విద్యార్థినులు మృతి బాధాకరం

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** కురుపాంలోని బాలికల గురుకులంలోని విద్యార్థినులు అనారోగ్యానికి గురైన విషయం తెలిసి బాధపడ్డానని. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. దీనిపై ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.. అక్కడ నెలకొన్న పరిస్థితిపై జిల్లా అధికారులు, వైద్యుల నుంచి వివరాలు తీసుకున్నానన్నారు.. అక్కడి పిల్లలు కామెర్లు, సంబంధిత లక్షణాలతో అనారోగ్యానికి గురైనట్లు తెలిపారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఇద్దరు విద్యార్థినులు వేర్వేరు రోజుల్లో ఇంటి దగ్గర ఒకరు, మరొకరు ఆసుపత్రిలో మృతి చెందినట్లు వివరించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. విశాఖపట్నం కేజీహెచ్ లో 37 మంది విద్యార్థినులకు చికిత్స అందిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినులకు మెరుగైన చికిత్స అందించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకొంటుంది. అదనపు వైద్య, ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేసుకొని నిరంతరం వారి ఆరోగ్య పరిస్థితిని పరీక్షించాలని అధికారులకు స్పష్టం చేయడమైనది. త్వరలో కురుపాం వెళ్ళి గురుకులంలో పరిస్థితిని పరిశీలిస్తానన్నారు..

## నడుములోతు నీళ్లలో పంట పొలాలు..

**శ్రీకాకుళం (జర్నలిస్ట్ ఫైల్) :** శ్రీకాకుళం జిల్లాలో వర్షాలు తగ్గుముఖం పట్టినా రైతులు నానా తంటాలు పడుతున్నారు. మూడు రోజుల క్రితం వర్షాలు దంచి కొట్టాయి. దీంతో నదులు, వాగులు, వంకలు పొంగిపొర్లాయి. వంశధార, నాగావళి నదులు ఉప్పొంగి ప్రవాహించాయి. దీంతో సమీప ప్రాంత పంటపొలాల్లోకి నడుములోతు నీళ్లు చేరాయి. హిరమండలంలో నాలుగు అడుగులకు పైగా పెరిగిన వరి చేలల్లో కూడా వరద నీరు ముంచెత్తింది. మూడు రోజులు అవుతున్నా పొలాల్లో తగ్గకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకూ తమను ఎవరూ పరామర్శించలేదని వాపోయారు. ఇంత కష్టంలో ఉన్న తమను ఆదుకోవాలని కోరుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో దాదాపు 8 వేల ఎకరాల్లో పంట జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. మరి నాయకులు, అధికారులు స్పందిస్తారేమో చూడాలి.

# నిపుణులు దొరకరేమో!

- యూఎస్ ఆర్థిక వ్యవస్థకే ఇబ్బందికరం
- హెచ్1బీ వీసా విధానంపై కలిసి పనిచేద్దాం
- వీసా బాండ్ రాసిస్తేనే అమెరికాలోకి ఎంట్రీనా
- ట్రంప్‌నకు పారిశ్రామిక సంఘాల లేఖ

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** హెచ్-1బీ కొత్త వీసాలకు లక్ష డాలర్ల ఫీజును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం ఆ దేశంలోని చిప్ తయారీ, సాఫ్ట్‌వేర్ కంపెనీలతో పాటు పలు రంగాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. కొత్త విధానం వల్ల నిపుణులైన విదేశీయులను నియమించుకోవడం కష్టమవుతుందని.. కీలక ఉద్యోగాలు ఖాళీగా ఉండిపోతాయనే సందేహాన్ని వ్యక్తం చేస్తూ దజనుకు పైగా పరిశ్రమ సంఘాలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే లేఖ రాశాయి. ఈ పారిశ్రామిక సంఘాల్లో చిప్ తయారీ కంపెనీలు, సాఫ్ట్‌వేర్ సంస్థలు, రిటెయిలర్లు.. ఇలా పలు రంగాలకు చెందినవి ఉన్నాయి. హెచ్1-బీ వీసా కొత్త విధానంతో అమెరికా ఆర్థిక వ్యవస్థకే ఇబ్బంది కలుగుతుందని లేఖలో ఇవి పేర్కొన్నాయి. అందువల్ల హెచ్1-బీ వీసా ప్రోగ్రామ్‌లో సంస్కరణలు తెచ్చేందుకు పరిశ్రమతో కలిసి ప్రభుత్వం పనిచేయాలని కోరాయి. నియామకాలు, శిక్షణ, నైపుణ్యం ఉన్నవారిని అ-ట్టేపెట్టి ఉంచుకోవడంలో అమెరికా కంపెనీలకు సవాళ్లు ఎదురుకాకుండా చూడాలని అభ్యర్థించాయి. అమెరికాకు పెట్టుబడులను రప్పించడంలో ట్రంప్ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూనే, కంపెనీలకు కష్టాలు రాకుండా చూడాలని వివరించాయి. లేఖ రాసిన సంఘాల్లో బిజినెస్ సాఫ్ట్‌వేర్ అలయన్స్, సెమీకండక్టర్ పరిశ్రమకు చెందిన సెమీ, నేషనల్ రిటెయిల్ ఫెడరేషన్, ఎంటర్‌టైన్‌మెంట్ సాఫ్ట్‌వేర్ అసోసియేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండస్ట్రీ కౌన్సిల్ వంటివి ఉన్నాయని ఒక ఆంగ్ల వార్తా సంస్థ తెలిపింది. అమెరికా అధ్యక్షుడికి పరిశ్రమ సంఘాలు ఇలా లేఖ రాయడం అరుదైన అంశం.




**వైట్‌హౌస్ ఏమంటోందంటే..:** హెచ్1-బీ వీసా కొత్త విధానాన్ని వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు వెనకేసుకొచ్చారు. అమెరికా కంపెనీలకు ఇది ఉపయోగకరమేనని, మోసపూరిత ధోరణుల నుంచి కంపెనీలు బయటపడతాయని పేర్కొన్నారు. పాత వీసా విధానాల వల్ల అమెరికా ప్రజలు - కంపెనీలపై ప్రతికూల ప్రభావం పడిందని వైట్‌హౌస్ ప్రతినిధి కుష్ దేశాయ్ వివరించారు.

**ఈ రంగాలకు నిపుణులు అవసరం :** హెచ్1-బీ కొత్త వీసా ఛార్జీ భారీగా పెంచడం వల్ల టెక్నాలజీ నుంచి ఆరోగ్య సంరక్షణ వరకు వివిధ రంగాలపై ఆర్థిక భారం అధికమవుతుంది. మైక్రోసాఫ్ట్, అమెజాన్, వాల్‌మార్ట్ వంటివీ స్కిల్డ్ వర్కర్ ప్రోగ్రామ్‌పైనే ఆధారపడి ఉన్నాయి. ఈ ప్రోగ్రామ్‌లో మార్పు వల్ల, ఉద్యోగ నియామకాలకు విఘాతం కలుగుతుంది. ఏఐ (కృత్రిమమేధ), బయోమెడికల్ ఇంజినీరింగ్ వంటి కొత్త తరం రంగాల్లో అత్యున్నత నైపుణ్యం ఉన్న సిబ్బంది అవసరమని సంఘాలు పేర్కొన్నాయి. ఏఐలో అమెరికా ముందుండాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఇది ఇబ్బందేనని తెలిపాయి.

**వీసా బాండ్ రాసిస్తేనే అమెరికాలో ఎంట్రీ :** తమ దేశానికి రావడానికి వీసా బాండ్‌ను సమర్పించాల్సిన దేశాల కొత్త జాబితాను అమెరికా విడుదల చేసింది. ఇందులో మరో మూడు దేశాలను చేర్చింది. కొత్త వీసా బాండ్ పైలట్ కార్యక్రమాన్ని ప్రకటించింది. సంవత్సర కాలం పాటు అమలులో ఉండబోతోన్న ఈ వీసా బాండ్ పైలట్ ప్రోగ్రామ్ ఈ ఏడాది ఆగస్టు 20వ తేదీన అమలులోకి వచ్చింది. 2026 ఆగస్టు 5వ తేదీ వరకు కొనసాగుతుంది.

ఇది తాత్కాలిక సందర్శకులుగా అమెరికా వీసాల కోసం దరఖాస్తు చేసుకునే విదేశీయులు, అధిక వీసా ఓవర్‌స్టే రేట్లు ఉన్న దేశాల పౌరులు లేదా విదేశీయులకు పెట్టుబడి ద్వారా పౌరసత్వ ప్రజాలికలను అందించే దేశాలకు వర్తిస్తుంది. వీసా ఆమోదం పొందడానికి ముందు ఆయా దేశాల పౌరులు/సందర్శకులు 15,000 డాలర్ల వరకు విలువ చేసే బాండ్ చెల్లించాల్సి ఉంటుంది. దీన్ని కాన్సులేట్ అధికారులు ధృవీకరించిన తర్వాతే చెల్లుబాటు అవుతుంది.

తాత్కాలిక సందర్శకులుగా వీసా కోసం దరఖాస్తు చేసుకునే విదేశీయులకు ఇది వర్తిస్తుంది. వీరికి బి-1/బి-2 కింద వీసాలు మంజూరు అవుతాయి. హై- ఓవర్‌స్టే రేట్ ఉన్న దేశాల పౌరుల కోసం అమెరికా ఈ కొత్త వీసా బాండ్ పైలట్ ప్రోగ్రామ్‌ను ఈ ఏడాది ఆగస్టు 20వ తేదీన ప్రారంభించింది. గాంబియా, మలావి, జాంబియా దేశాలను తాజాగా దీని పరిధిలోకి తీసుకొచ్చింది. ఆయా దేశాల పౌరులు అమెరికాలోకి ప్రవేశించడానికి గరిష్టంగా 15,000 డాలర్ల వరకు వీసా బాండ్ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది.

ఈ పైలట్ ప్రోగ్రామ్ కింద బాండ్ పోస్ట్ చేసిన ప్రతి వీసా హోల్డర్ కూడా.. అమెరికా చట్టం ప్రకారం బోస్టన్ లోగాన్, జాన్ ఎఫ్ కెన్నెడీ, వాషింగ్టన్ డల్లెస్ అంతర్జాతీయ విమానాశ్రయాల ద్వారా మాత్రమే అమెరికాలోకి ప్రవేశించాలి. అక్కడి నుంచే తిరిగి వెళ్లాలి. దరఖాస్తుదారు తన నాన్-ఇమ్మిగ్రెంట్ వీసా స్థితి, బాండ్ లో పొందుపరిచిన అన్ని నిబంధనలను పాటించినట్లయితేనే ఆ 15,000 డాలర్ల మొత్తాన్ని తిరిగి తీసుకోగలుగుతారు. ఏ ఒక్కటి ఉల్లంఘించినా కూడా బాండ్ రద్దవుతుంది.

హై- ఓవర్‌స్టే రేట్ ఉన్న దేశాల జాబితాలో భారత్ లేదు. 2023లో భారత్ నుండి 3,822 మంది ఓవర్ స్టే అయ్యారు, దీని ఫలితంగా మొత్తం ఓవర్ స్టే రేటు 1.58 శాతంగా రికార్డయింది. %దీ1/దీ%2 వీసాలకు ఓవర్‌స్టే రేటు 1.29 శాతం. మలావి ఓవర్ స్టే రేటు 4.17 ఉంటోంది. జాంబియా- 10 శాతానికి పైగా, గాంబియా- 18.6 శాతానికి పైగా ఓవర్ స్టే రేటు నమోదైంది. ఈ మూడు దేశాల పౌరులు తాత్కాలికంగా అమెరికా వెళ్లడానికి 15,000 డాలర్ల వీసా బాండ్ ను సమర్పించాల్సి ఉంటుంది.

## వాతావరణ మార్పుతో పెరుగుతున్న వ్యాధుల

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** జలుబు, దగ్గు, గొంతునొప్పి లాంటి సమస్యలతో ఎక్కువ మంది బాధపడుతున్నారు. స్వరపేటిక వాపు, గొంతు గరగర, బొంగురుపోవడం, తడారడం.. గొంతులో నొప్పి, ఆహారం మింగలేని పరిస్థితి ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు ఇంట్లో చిట్కాలతో కొంతమేర ఉపశమనం పొందే వీలున్నా.. నాలుగైదు రోజుల్లో పరిస్థితి కుదుటపడకపోతే వైద్యులను సంప్రదించడం మేలని నిపుణులు చెబుతున్నారు.




**సమస్యకు కారణం ఇదే :** వర్షాలకు తడిసినా, చల్లని వాతావరణంలో తిరిగినా రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారిలో ఇన్ఫెక్షన్లు తలెత్తుతాయి. దుమ్ము, ధూళి, కాలుష్య ఉద్గారాల ప్రభావంతో ఎలర్జీతో పొడిదగ్గు, గొంతు నొప్పి మొదలవుతాయి. జీర్ణవ్యవస్థలో లోపాల వల్ల కడుపులోని యాసిడ్ గొంతులోకి వచ్చి గరగర, గొంతు బొంగురుగా మారే అవకాశమూ ఉంది.

**సి విటమిన్ ఎక్కువ ఉన్న పండ్లు తీసుకోవాలి :** విటమిన్-సి పుష్కలంగా ఉన్న నారింజ, బొప్పాయి, నిమ్మ, కివీ లాంటి పండ్లు రోజువారీ ఆహారంలో తీసుకోవడం మేలు. టమాటా, ద్రాక్ష, అరటి, క్యారెట్, ఉల్లి లాంటి పదార్థాల్లోని యాంటీ ఆక్సిడెంట్లు ఎలర్జీ తగ్గించడంలో ఉపకరిస్తాయి.

గ్లాసు గోరువెచ్చని నీటిలో అరచెంచా ఉప్పువేసి కలిపి.. తరచూ పుక్కిలిస్తే ఉపశమనం పొందే వీలుంది. ఇందులోని యాంటీ మైక్రోబయల్ ప్రభావం వల్ల ఇన్‌ఫెక్షన్ వ్యాప్తి తగ్గుతుంది.

తేనెలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు గొంతు వాపును తగ్గిస్తాయి. అల్లం టీ, గ్రీన్ టీ, తేనె, తులసిరసంతో తీసుకుంటే ఉపశమనం.

గ్రీన్ టీలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటోన్యూట్రియంట్లు, యాంటీ ఎలర్జిటిక్ ఏజెంట్లు ఎలర్జీని తగ్గిస్తాయి.

శరీరంలో నీటిశాతం తగ్గినా గొంతుపై ప్రభావం పడే అవకాశం ఉంది. అందుకే రోజుకు 7-8 గ్లాసుల నీళ్లు తాగాలి.

చల్లటి వాతావరణం, శీతల పానీయాలు, ధూమపానం, మద్యానికి దూరంగా ఉండాలి. కారం, పులుపు, మసాలా ఆహారాలు తగ్గించాలి.

**వర్షంలో తడిసిన వెంటనే జాగ్రత్త తీసుకోవాలి :** వర్షంలో తడిసినా, ఉదయాన్నే బయటకు వెళ్లినా వాతావరణ ప్రభావం శరీరంపై పడుతుంది. వర్షాకాలంలో కలుషిత జలాలతోనూ ఇన్ఫెక్షన్లు వస్తాయి. పిల్లలు, పెద్దలు, మధుమేహ పీడితులు, క్యాన్సర్ మందులు వాడుతున్నవారూ త్వరగా ప్రభావితం అవుతారు. ఓపీకి 30% వరకు ఈ తరహా కేసులు వస్తున్నాయి. రోగనిరోధక శక్తిని పెంచే విటమిన్-సి ఉన్న పండ్లు తీసుకోవాలి. కాచి చల్లార్చిన నీళ్లు తాగాలి. బయట ఆహారం తీసుకోవడం మానేయాలి.

## జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్టు ఫైల్)** ఈ ఏడాది గుంటూరు జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో 50 వేల మెట్రిక్ టన్నుల సేకరణకు లక్ష్యంగా ఈ మేరకు ఇక్కడ ఇబ్బంది లేకుండా ఏడాది ధాన్యం సేకరించాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఇటీవల దీనిపై గుంటూరు జిల్లా కలెక్టరేట్లో అధికారులు ధాన్యం సేకరణ కమిటీతో ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించారు. ఏడాది జిల్లాలో 3,89,849 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. , ఇందులో డిసెంబర్ 2025 నుండి 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు నియమ నిబంధనలను కూడా త్వరలో వెల్లడించనున్నారు. తాజా సమాచారం ప్రకారం. 177 రైతు సేవా కేంద్రాలు , 45 రైతు సేవా క్లస్టర్ల ద్వారా ధాన్యం సేకరించాలని నిర్ణయించారు



ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాకు రూ. 2,389/- లు , సాధారణ రకానికి రూ. 2,369/- లకు కొనుగోలు చేయాలని నిర్ణయించారు. గతంలో కేంద్ర నిర్ణయక సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ అధికారులు ఇ - పంట , ఇ - కేవైసీ వంద శాతం పూర్తి చేయాలని. ఆదేశించారు. వ్యవసాయ అధికారులు పండించిన పంట రకాన్ని గుర్తిస్తారు. తేమ శాతం అధికంగా వుండకుండా చూడాలని చెప్పారు. ధాన్యం సేకరణ నిబంధనలను రైతులకు తెలిపేందుకు మండల స్థాయి అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని కూడా జిల్లా అధికారులు ఆదేశించారు

రైతులు తమ పంటను ఏ మిల్లులకు అందించాలో కూడా తెలియజేయాలి. ఆ మిల్లులకు పంటను తరలించేలా సివిల్ సప్లయ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం తరలించే వాహనాలకు జీపీఎస్ వుండేలా రవాణా శాఖాధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. తేమ శాతం అధికంగా వుంటే డ్రైయర్లను ఉపయోగించాలి.

రైతులకు అవసరమైన టార్పాలిన్ లు సరఫరా చేసేందుకు మార్కెటింగ్ శాఖాధికారులు ఏర్పాటు చేసేలా నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారు. అలాగే ధాన్యం తూకానికి సంబంధించి లీగల్ మెట్రాలజీ అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ధ్యానం లోడింగ్ , అన్ లోడింగ్ చేసేందుకు సరిపడా హమాలీలను సిద్ధం చేయాలని ఆదేశించారు. కార్మిక శాఖ అధికారులకు సూచించారు. టార్పాలిన్ లు సబ్సిడీపై అందించాలని , పెండింగ్ బిల్లులు చెల్లించాలని మిల్లర్లు ఇటీవల కోరారు. , ఈ విషయమై ప్రభుత్వానికి తెలియజేసి తదుపరి చర్యలు తీసుకుంటామని సంయుక్త కలెక్టర్ మిల్లర్లకు హామీ ఇచ్చారు.

## రైతు బజార్ల పై చంద్రబాబు దృష్టి..!



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు, రైతులకు శుభవార్త చెప్పింది. ఇద్దరికి ఉపయోగపడేలా రైతుబజార్ల సంఖ్యం పెంచాలని ప్లాన్ చేసింది. ఈ రైతు బజార్ల ద్వారా అటు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటుగా..

ఇటు ప్రజలకు తక్కువ ధరలో కూరగాయలు దొరికే విధంగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ రైతు బజార్లను ప్రారంభించారు. కొన్నేళ్లుగా వీటిని సరిగా పట్టించుకోలేదు.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మళ్ళీ రైతు బజార్లపై దృష్టి పెట్టింది. ప్రతి నియోజకవర్గానికి ఒక రైతు బజారును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

రైతులు కష్టపడి పండించిన కూరగాయలు, ఆకుకూరలకు మంచి ధర రావాలని చంద్రబాబు నాయుడు చెబుతున్నారు. వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయలు అందించాలనేది ఆయన ఆలోచన. ప్రస్తుతం కొన్ని రైతు బజార్లు ఉండగా.. ఇకపై ప్రతి నియోజకవర్గంలో ఒక రైతు బజారు ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఇటీవల సమీక్షంలో కూడా చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 127 రైతుబజార్లు ఉన్నాయి.. కొత్తగా 80 రైతుబజార్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రైతు బజార్ల ద్వారా రైతులకు లాభం చేకూరుతుంది. వినియోగదారులకు కూడా తక్కువ ధరలో కూరగాయలు దొరుకుతాయి. అందుకే కూటమి ప్రభుత్వం వీటి సంఖ్యను పెంచాలని చూస్తోంది.

ఇప్పటివరకు రైతుబజార్లలో కూరగాయలు మాత్రమే అమ్మేవారు. ఇకపై వాణిజ్య పంటలను కూడా అమ్మడానికి ప్రణాళికలు చేస్తున్నారు. దీనివల్ల రైతులకు మరింత ఎక్కువ లాభం వస్తుంది అంటున్నారు. 1999లో చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతు బజార్లను ప్రారంభించారు. రైతులకి మద్దతుగా, ప్రజలకు తక్కువ ధరలకే కూరగాయలు అందించాలనే ఉద్దేశం. ఈ వ్యవస్థ ద్వారా ఏటా రూ. 2,000 కోట్ల వ్యాపారం జరుగుతోంది. గత 25 ఏళ్లుగా రైతు బజార్లకు మంచి ఆదరణ లభిస్తోంది. రైతు బజార్లు చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. ప్రభుత్వం రైతు బజార్ల సంఖ్యను పెంచడానికి ప్రయత్నాలు చేస్తోంది. నగరాలు, పట్టణాలు పెరుగుతుండటంతో శివారు ప్రాంతాల్లో మరిన్ని రైతు బజార్లను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటోంది.

పాత రైతు బజార్లలో కూల్ ఛాంబర్లు, కోర్ట్ రూంలను ఏర్పాటు చేయనున్నారు. రైతులు తమ ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి, మంచి ధర వచ్చినప్పుడు అమ్ముకోవడానికి ఈ ఏర్పాటు ఉపయోగపడుతుంది. ప్రస్తుతం కూరగాయలకే పరిమితమైన రైతు బజార్లలో వాణిజ్య పంటలను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కొత్త రైతు బజార్లను ఆధునిక హంగులతో వెంటనే నిర్మించాలని భావిస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 10 చోట్ల కూల్ ఛాంబర్లను ఏర్పాటు చేశారు. మార్కెట్‌లో తక్కువ ధర ఉన్నప్పుడు రైతులు తమ ఉత్పత్తులను అక్కడ నిల్వ చేసుకుంటున్నారు. ఆ తరువాత, మంచి ధర వచ్చినప్పుడు వాటిని అమ్ముకుంటున్నారు. అంతేకాదు ప్రజలు, రైతులకు పంట ఉత్పత్తులపై ధరల వివరాలు మొబైల్స్‌కు మెసేజ్‌లు పంపేలా ప్లాన్ చేస్తోంది.. ఓ యాప్ తీసుకురావాలని భావిస్తున్నారు. అలాగే కూరగాయల ధరలు తెలిపేలా రైతు బజార్లలో ఎల్‌ఈడీ డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలనుకుంటున్నారు.

# ట్రంప్ వార్నింగ్‌తో దిగొచ్చిన హమాస్!

- యుద్ధం ఆపేందుకు ఓ ప్రణాళికలు సూచించిన ట్రంప్
- అంగీకరించకపోతే నరకం చూపిస్తానంటే హమాస్.ను హెచ్చరించిన ట్రంప్
- ట్రంపు పై ప్రధాని మోదీ ప్రశంసలు

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ఓ ప్రణాళికను సూచించిన సంగతి తెలిసిందే. దీనిని అంగీకరించకపోతే నరకం చూపిస్తానంటూ హమాస్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఈ బెదిరింపుల నేపథ్యంలో హమాస్ దిగొచ్చింది. ట్రంప్ ప్రణాళికలోని కొన్ని అంశాలను అంగీకరిస్తున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొంది.

ట్రంప్ ప్రణాళిక ప్రకారం తమ చెరలోని ఇజ్రయెల్ బందీలందరినీ విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. అయితే, ఆయన ప్రతిపాదించిన కొన్ని అంశాల్లోని విషయాలపై చర్చలు జరపాల్సి ఉందని పేర్కొంది. ఈ చర్చలు వెంటనే జరగాలని, అందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. ఇక, గాజా పరిపాలనను స్వతంత్ర సాంకేతిక నిపుణుల పాలస్తీనా సంస్థకు అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా యుద్ధం ముగించి, శాంతి నెలకొల్పేందుకు అరబ్, ఇస్లామిక్, అంతర్జాతీయ భాగస్వాములతోపాటు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు కృతజ్ఞతలు తెలిపింది.

గాజాపై బాంబు దాడులు ఆపేయండి

బందీల విడుదలకు హమాస్ అంగీకరించిన నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు ట్రంప్ కీలక సూచనలు జారీ చేశారు. గాజాపై బాంబు దాడులను వెంటనే నిలిపివేయాలంటూ ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. 'హమాస్ ప్రకటన ప్రకారం.. శాశ్వత శాంతికి వారు సిద్ధంగా ఉన్నట్లు నమ్ముతున్నా. ఇజ్రాయెల్ వెంటనే గాజాపై బాంబు దాడులను ఆపాలి. దీంతో మనం బందీలను సురక్షితంగా, త్వరగా విడుదల చేసుకోగలం. ప్రస్తుతం దానిపై దాడులు చేయడం చాలా ప్రమాదకరం' అని చెప్పుకొచ్చారు.



ఇజ్రాయెల్‌కు ట్రంప్ చేసిన సూచనలను హమాస్ అభినందించింది. యుద్ధం ముగింపు, ఖైదీల మార్పిడి, గాజా నుంచి ఇజ్రాయెల్ సైన్యం ఉపసంహరించుకోవడం వంటి వాటిపై వెంటనే చర్చలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఉద్ఘాటించింది. ఇక, హమాస్ అంగీకారాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్వాగతించారు. ఈ క్రమంలోనే ట్రంప్ ప్రణాళికలోని తొలి దశ అమలుచేయడానికి తాము సిద్ధమవుతున్నామని వెల్లడించారు.

గాజా యుద్ధం ఆపేందుకు ట్రంప్ 20 సూత్రాల ఫార్ములాను ప్రతిపాదించారు. దీనికి ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ క్రమంలోనే హమాస్‌కు ఆదివారం వరకు గడువు విధించారు. అప్పటిలోగా.. ఒప్పందం కుదుర్చుకోవడానికి రాకపోతే హమాస్‌కు నరకం చూపిస్తానంటూ బెదిరించారు. ఈ క్రమంలోనే హమాస్ అంగీకరించింది. ఒప్పందంలో భాగంగా 72 గంటల్లో బందీలందరినీ హమాస్.. 250 మంది ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేయాలి. అలాగే గాజా పాలనలో హమాస్ పాత్ర ఉండదు. దాని ఆయుధ వ్యవస్థలను, సొరంగాలను ధ్వంసం చేయాల్సి ఉంటుంది.

**యుద్ధం ముగింపునకు ముందడుగు.. ట్రంప్‌పై మోదీ ప్రశంసలు**

ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధం ముగింపునకు కీలక ముందడుగు పడింది. గాజాలో శాంతి నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల ఫార్ములాను హమాస్ అంగీకరించింది. ఈ తాజా పరిణామాలను భారత్ స్వాగతించింది. గాజాలో శాంతి ప్రయత్నాలకు ట్రంప్ నాయకత్వాన్ని ప్రధాని మోదీ అభినందించారు.

గాజాలో శాంతి ప్రయత్నాల్లో నిర్ణయాత్మక పురోగతి సాధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాయకత్వాన్ని స్వాగతిస్తున్నట్లు మోదీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. బందీల విడుదలకు అంగీకారం కుదరడం శాంతిస్థాపనకు కీలక ముందడుగు అన్నారు. శాశ్వత, న్యాయమైన శాంతి పునరుద్ధరణ ప్రయత్నాలకు భారత్ ఎప్పుడూ గట్టిగా మద్దతు ఇస్తుందన్నారు.

గాజా యుద్ధం ఆపేందుకు ట్రంప్ చేసి ప్రతిపాదనలు తొలుత ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ క్రమంలోనే హమాస్ తన అంగీకారం తెలపకపోవడంపై ట్రంప్ సీరియస్ అయ్యారు. అదివారం ఆరు గంటల్లోగా (అమెరికా కాలమానం ప్రకారం) ఒప్పందం కుదుర్చుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హమాస్‌ను హెచ్చరించారు. దీంతో దిగొచ్చిన హమాస్.. బందీల విడుదలకు అంగీకరించింది. అయితే, ప్రతిపాదనలోని కొన్న విషయాలపై ఇంకా చర్చలు జరపాల్సి ఉందని పేర్కొంది. హమాస్ ప్రకటన నేపథ్యంలో గాజాపై దాడులు చేయొద్దంటూ ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించారు.



పర్యాటక ప్రాంతాల్లో లిడ్ క్యాప్ స్టాళ్ళు ఏర్పాటు ద్వారా

# ప్రోత్సాహం కల్పిస్తాం

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధికి ఆర్థిక పరిపుష్టి కల్పించాల్సిన అవసరాన్ని వివరించిన మంత్రి దుర్గేష్
- లిడ్ క్యాప్ ద్వారా శిక్షణ పొందిన యువతకు సర్టిఫికెట్లు ప్రధానం

**గుంటూరు, అక్టోబరు 5 (జర్నలిస్ట్ ఫైల్)**

లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలోని టూరిజం ప్రాంతాల్లో లిడ్ క్యాప్ స్టాళ్ళు ఏర్పాటు చేసి లెదర్ ఉత్పత్తులకు ప్రోత్సాహం కల్పిస్తామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. శనివారం గుంటూరు జిల్లాలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన లిడ్ క్యాప్ ఆవిర్భావ దినోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిడ్ క్యాప్ ద్వారా శిక్షణ పొందిన యువతకు మంత్రి కందుల దుర్గేష్ తన చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక పరిపుష్టిని అందించి దోహదపడాల్సిన అవసరాన్ని మంత్రి దుర్గేష్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పాదరక్షలు తయారు చేసే ప్రత్యేక సంస్థగా విరాజిల్లుతున్న లిడ్ క్యాప్ ద్వారా లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందన్నారు. గడిచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం చర్మకారులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాష్ట్ర లెదర్ ఇండస్ట్రీకి మల్టీ నేషన్ కంపెనీలతో పోటీ పడే సత్తా ఉందన్నారు. ఆ సంస్థకు గత వైభవాన్ని తిరిగి తెచ్చే విధంగా లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాల రావు చేస్తున్న కృషిని అభినందించారు. ఎంతో మందికి లిడ్ క్యాప్ ద్వారా శిక్షణ అందించి జీవితంలో స్థిరపడేందుకు దోహదపడిన సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా లెదర్ ఇండస్ట్రీలో వచ్చిన మార్పులను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లిడ్ క్యాప్ కి సరైన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో మాదిగ యువతకు సపోర్ట్ గా నిలిచిన సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెదర్ ఇండస్ట్రీని అభివృద్ధి చేసి సంబంధిత ఇండస్ట్రీపై ఆధారపడిన యువతకు సముచిత స్థానం కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదన్నారు. లిడ్ క్యాప్ సంస్థకు నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. వర్గీకరణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సిబిఎన్ రక్షా కేంద్రాలను మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు జిల్లా స్థానిక ఎమ్మెల్యేలు మాధవి, నజీర్ అహ్మద్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాల రావు, టీడీపీ సీనియర్ నాయకులు వర్ల రామయ్య, లిడ్ క్యాప్ ఎండీ, ప్రసన్న వెంకటేష్, ఐఏఎస్, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ పరిశోధనా రంగంలో

# స్ఫూర్తి దాయకం

- డాక్టర్ మేకల జానకిరామయ్య
- అంతర్జాతీయ స్థాయిలో టార్చ్ బేరర్ అవార్డు పొందిన విజయవాడ వాసి జానకి రామయ్య
- భారతదేశంలో డ్రగ్ డిస్కవరీలో టాప్ శాస్త్రవేత్తగా గుర్తింపు





**విజయవాడ, అక్టోబరు 5 (జర్నలిస్ట్ ఫైల్)**

అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు చేయడంలో యువతకు స్ఫూర్తి ప్రదాతగా విజయవాడకు చెందిన డాక్టర్ మేకల జాకిరామయ్య అని అంతర్జాతీయ యూనివర్శిటీలు ప్రశంసించాయి. ప్రపంచంలో ఉన్న అత్యంత ప్రభావవంతమయిన 2 శాతం శాస్త్రవేత్తలు ఎవరు అనే విషయంపైన ప్రతీ ఏడాది సర్వే అమెరికాకు చెందిన స్టాన్ ఫోర్ట్ యనివర్శిటీ చేసి లిస్టు ప్రకటిస్తుంది. ఈ ఏడాది కూడా ఎల్సీవియర్ తో కలిసి చేసిన సర్వే ప్రకారం విజయవాడలోని కృష్ణలంకకు చెందిన డాక్టర్ మేకల జానకి రామయ్యకు అమెరికాకు చెందిన స్టాన్ ఫోర్ట్ యనివర్శిటీ చేసి లిస్టులో స్థానం లభించడంతో పాటు పరిశోధనల రంగంలో టార్చ్ బేరర్ అనే అవార్డుతో ఆయనను స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీ గౌరవించింది. గత 25 ఏళ్లుగా ఆయన మెదడు క్యాన్సర్ పైన విస్తృత స్థాయిలో ఆయన చేసిన పరిశోధనలకు గాను ఆయనకు ఈ అరుదైన గౌరవం లబించింది. క్యాన్సర్ వ్యాదిగ్రస్తులకు అధునాతన వైద్యం అందించడంతో పాటు మెదడు వ్యాదులకు సంభందించిన పలు రకాల ఔషదాలకు ఆయన రూపకల్పన చేశారు. బాపట్ల వ్యవసాయ కళాశాల నుండి బిఎస్సి వ్యవసాయంలో గోల్డ్ మెడల్ సాదించిన డాక్టర్ జానకి రామయ్య కెఎల్ యూనివర్శిటీ, విఐటి లాంటి ప్రముఖ యూనివర్శిటీలలో ప్రొఫెసర్ గా సేవలందించడంతో పాటు టిల్ ఆర్ 7 లోపించిన పురుషులకు కరోనా సోకుతుందనే విషయాన్ని కనుగొన్న ఐసిఎమ్మార్ శాస్త్రవేత్తగా ఆయన ఎన్నో అవార్డులు, రివార్డులు సాదించారు. యుక్త వయస్సు నుండే పరిశోధనలకు తన జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ జానకిరామయ్య నేటి యువతరానికి టార్చ్ బేరర్ అనడంలో ఏమాత్రం సందేహం లేదు. 2025 సర్వేపల్లి రాధాకృష్ణ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు కూడా ఆయన ఎంపికయ్యారు. అనేక మందులను కనుగొని ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తల చేత ఆయన ప్రసంశలు పొందారు. మెడికల్ రంగంలో తాను చేసిన పరిశోధనల వలన భారతదేశంలో డ్రగ్ డిస్కవరీలో టాప్ శాస్త్రవేత్తగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సహ ప్రొఫెసర్లు డాక్టర్ జానకిరామయ్యను అభినందించారు.

# నెరవేరిన మరో హామీ "ఆటో డ్రైవర్ల సేవలో "

- రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకం
- రాష్ట్రంలో 2,90,669 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ 436 కోట్లు జమ
- ఏలూరు జిల్లాలో 10,655 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ 15.98 కోట్లు జమ
- ఆటో డ్రైవర్లు దసరా సంతోషం నేడే
- శ్రమజీవులకు గౌరవం, స్వవలంబనకు మరింత ప్రోత్సాహం
- ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లుకు ఏడాదికి రూ 15 వేలు ఆర్థిక సాయం సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి




**ఏలూరు, అక్టోబరు 5 (జర్నలిస్ట్ ఫైల్)**

నూజివీడులో శనివారం సాయంత్రం ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ఖాకీ డ్రస్ ధరించి, పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి సభాస్థలికి భారీ ఎత్తున ఆటోలతో ర్యాలీ, ఆటోను స్వయంగా నడిపి సభాస్థలిగా చేరుకున్న మంత్రి పార్థసారథి. మంగళహారతులతో ఘన స్వాగతం పలికి మంత్రి నుదుటన మహిళలు కుంకుమ తిలకం దిద్దారు. నూజివీడులోని ప్రభుత్వ ఆసుపత్రి వెనుకవైపుగల నందనంతోటలో ఏర్పాటు చేసిన "ఆటో డ్రైవర్ సేవలో" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మంత్రి కొలుసు పార్థసారథి లాంఛనంగా ప్రారంభించారు. ఆటో డ్రైవర్లు సన్మానం చేసి, నూజివీడు నియోజవర్గం 1996 మందికి రూ 2.99 కోట్లు నమూనా చెక్కును ఆటో డ్రైవర్లకు మంత్రి కొలుసు పార్థసారథి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రం, ప్రతి నియోజకవర్గం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ఒక పండుగ వాతావరణంలో జరిగాయని, ప్రతి ఆటో డ్రైవరు ఇంటికి వెలుగులు నింపాయని అన్నారు. గత ప్రభుత్వం 10 వేలు చొప్పున 2.30 లక్షలు మందికి రూ 230 కోట్లు మాత్రమే ఇచ్చారని, మన ప్రజా ప్రభుత్వం 15 వేలు చొప్పున 2.91 లక్షలు మందికి రూ 436 కోట్లు అందజేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యిందని, ఎన్నికల్లో ఇవ్వని హామీలు కూడా నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని క్రొత్తపథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. దీపం పథకం -2 ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి ఒక ఏడాదికి ఉచితంగా మూడు గ్యాసు సిలిండర్లు ఇస్తున్నామన్నారు. దీనివలన ఒక ఏడాదికి 2,500 కోట్లు అదనపు భారమని అయినా కూడా ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం చేస్తున్న ఒక మంచి కార్యక్రమం అన్నారు. సమాజాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి, నిరుపేదలను ఆదుకోవాలని అన్నారు. స్త్రీశక్తి పథకం రాష్ట్రంలో 1 కోటి 85 వేలు మంది మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ఉచితంగా ప్రయాణాలు చేస్తు న్నారని తెలిపారు. తల్లికి వందనం కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి రూ 15 వేలు చొప్పున అందిస్తున్నామని అన్నారు. ఆటో డ్రైవర్ల గ్రీన్ టాక్స్ నుండి వెసులుబాటు కల్పించి ఆదుకున్నామన్నారు. తక్కువ సమయంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం విజయవంతం చేసిందని, ఎక్కడయినా ఒకటి లేక రెండు అర్హులు ఉంటే సంబంధిత ధృపత్రాలతో సచివాలయంలో నమోదు చేసుకోవాలని, వారికి కూడా తప్పనిసరిగా లబ్ధిని అందజేస్తామన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసేందుకు స్త్రీశక్తి పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందేనని, పథకం వల్ల నష్టంవాటిల్లు తోందని డ్రైవర్లు చెప్పడంతో స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభలో వారికి రూ 15 వేలు ఆర్థిక సాయం అందిస్తామని చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని లాంఛనంగా ముఖ్యమంత్రి విజయవాడలో ప్రారంభిం చారని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ సూపర్ జిఎస్టి ప్రకటించారని దీనివలన ఆటో డ్రైవర్ల సోదరులకు క్రొత్త ఆటో కొనుగోలు చేసుకుంటే రూ 24 వేలు వరకు తగ్గుతుందని, అలాగే స్పేర్ పార్ట్స్ , కుటుంబ అవసం –లకు ఏది కొనుగోలు చేసినా జీఎస్టీ ద్వారా మనకు కొంత ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, విజయవాడ ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, జెడ్పీ సిఇవో యం.శ్రీహరి, ఉప రవాణా కమీషనరు కరీం, కమర్షియల్ టాక్స్ సహాయ కమీషనరు శ్రీనివాసరావు మండల వివిధ శాఖల అధికారులు, యంపిపి ఆరేపల్లి శిరీష, పురపాలక సంఘం వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, పురపాలక సంఘం కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సెరిబ్రల్ ఫాల్సీతో బాధపడే చిన్నారులకు ఉచిత వైద్యం





- ప్రముఖ చిన్నపిల్లల ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె దుర్గా నాగరాజు

**విజయవాడ, అక్టోబరు 5 (జర్నలిస్ట్ ఫైల్)**

గత 15 సంవత్సరాలుగా సెరిబ్రల్ ఫాల్సి తో బాధపడే చిన్నారులకు ఉచిత వైద్యం అందించినట్లు ప్రముఖ చిన్నపిల్లల ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె దుర్గా నాగరాజు తెలిపారు. వరల్డ్ సెరిబ్రల్ ఫాల్సిడే సందర్భంగా సూర్యారావుపేట, నరసింహ నాయుడు వీధిలో గల మిత్ర హాస్పిటల్ నందు జరిగిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ చిన్నపిల్లల ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె దుర్గా నాగరాజు మాట్లాడుతూ ఈ నెల అక్టోబర్ 6వ తేదీన సెరిబ్రల్ ఫాల్సి ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపు నందు సెరిబ్రల్ ఫాల్సి నడవలేనివారికి, నడకలో వత్యాసం ఉన్న చిన్నారులకు, కాలు, చేయి వంకర కలిగిన చిన్నపిల్లలకు, పుట్టుకతో అంగవైకల్యం ఉన్న చిన్నారులకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అంగవైకల్యం కలిగినవారిని ప్రేమగా చూడాలని, అవమాన పరచకూడదని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో రిజిస్ట్రేషన్ పొందిన పేషెంట్స్ లకు ఉచిత వైద్యం లభిస్తుందని తెలిపారు. ప్రముఖ యురాలాజిస్ట్ డాక్టర్ సతీష్ మద్రివాడ మాట్లాడుతు సెరిబ్రల్ ఫాల్సితో బాధపడేవారికి ఖచ్చితంగా యూరాలజి సమస్యలు సంభవిస్తాయని, ఇటువంటి వారికి అందుబాటులో మిత్ర హాస్పిటల్ నందు ఆధునిక వైద్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ సౌకర్యం కలదని, అన్ని ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీల కాష్ లెస్ సదుపాయం అందిస్తున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్స్ కొరకు 90889 39495, 91103 66244 నంబర్ల నందు సంప్రదించగలరు అని పేర్కొన్నారు. అనంతరం వివరాలు తెలిపే కరపత్రాన్ని విడుదల చేసారు. ఈ విలేకరుల కార్యక్రమములో ఫీజియోథెరఫిస్ట్ డాక్టర్ వర్షిణి మరియు తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా

# చండి హెూమం, పూర్ణాహుతి కార్యక్రమాలు

- పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీస్ కమీషనర్ దంపతులు





**విజయవాడ, అక్టోబరు 5 (జర్నలిస్ట్ ఫైల్)**

విజయవాడ నగరం, ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నందు ప్రతిష్టాత్మకంగా జరిగిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకలను పురస్కరించుకుని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ప్రతి సంవత్సరం సాంప్రదాయ పద్ధతుల ప్రకారం పూర్ణాహుతి మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శనివారం విజయవాడ, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వన్ టౌన్ పోలీసులు ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను 11 రోజులు పాటు భక్తి శ్రద్ధలతో నిర్వహించిన అనంతరం ఈ రోజు చండీ హెూమం నిర్వహించడం జరిగింది. అనంతరం దసరా ముగింపు కార్యక్రమానికి ఎన్.టి. ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు దంపతులు ముఖ్య అతిధులుగా విచ్చేసి, వేద పండితులు నిర్వహించిన హెూమంనందు పూర్ణాహుతిని సమర్పించి, దసరా మహెూత్సవాలకు ముగింపు పలకడం జరిగింది. ఈ కార్యక్రమములో పోలీస్ కమీషనర్ స్వయం గా అన్న ప్రసాదాలను వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం ఆలయ కమాండ్ కంట్రోల్ వద్దకు వెళ్లి సి.సి కెమెరా ద్వారా భక్తుల రద్దీని పరయ్యవేక్షించి అధికారులుకు ,సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ.. ఈ ఏడాది 4500 ం1500 మంది వరకూ పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు. ఈ సారి ఆధునాతన టెక్నాలజీలను ఉపయోగించుకుని సి.సి.కెమెరాలు,డ్రోన్ మరియు ఫెషియల్ రికగ్నైజెషన్ కెమెరాల ఉపయోగించి అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ బందోబస్తులను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సారి దాదాపు 16 లక్షల వరకూ భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అన్ని డిపార్ట్మెంట్ ల సమన్వయంతో ఈ దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తులకు ఇబ్బంది కలగకుండా పోలీసులు పోలీస్ సిబ్బంది గతం లోకంటే బాగా పనిచేసారు. నవరాత్రులకు సహకరించిన అందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.సి.పి. లు ఏ.సి. పి.లు, వన్ టౌన్ ఇన స్పెక్టర్ గురు ప్రకాష్,నగరంలో విధులు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం వెబ్ సైట్‌లో అర్జీలు సమర్పించవచ్చు



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్టు ఫైల్):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లోనే కాకుండా అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీల వివరాలు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లోనూ నమోదు చేసుకోవచ్చని చెప్పారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని తెలిపారఅర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, వాటికి సంబంధించిన సమాచారం తెలుసుకొనుటకు లి1100లి (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

## ఐజెయు సభ్యులుగా చందు సుబ్బారావు



**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్)** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సమావేశాలలో, తెనాలి ఐజెయు సభ్యులుగా చందు సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజస్థాన్ లోని జైపూర్ లో, ఈనెల 4,5, తేదీలు, రెండు రోజుల సమావేశాల్లో, ఆదివారం ఐజెయు సభ్యులుగా ఎపి నుండి 52మంది ఏకగ్రీవం కాగా, 6గురు, ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి ఏకగ్రీవమయ్యారు. వీరిలో, తెనాలి నుండి ,చందు సుబ్బారావు, ఐజెయు సభ్యులుగా, ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల, తెనాలి శాఖ ఏపీయూడబ్ల్యూజే కార్యవర్గం హర్షం వెలిబుచ్చింది.

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** ఏపీలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయన్న రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచనల మేరకు ఆదివారం గుంటూరు నగరంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నిలిచే వర్షం నీటిని ఎప్పటికప్పుడు బెయిల్ అవుట్ చేయడానికి మోటార్లను సిద్దం చేసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, వార్డ్ సచివాలయ కార్యదర్శులు వం-ర్షం తగ్గే వరకు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. విధ్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటున్నందున త్రాగునీటి సరఫరాకి సమస్య రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఏఈలకు, ఎక్కడైనా చెట్లు పడిపోతే తొలగించడానికి సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఏడిహెచ్ కి స్పష్టం చేశారు. 3 వంతెనలు, కంకరగుంట ఆర్యూబి దగ్గర,రింగ్ రోడ్, చుట్ట గుంట సెంటర్ లోని లోతట్టు ప్రాంతంలో నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, కల్వర్ట్ ల దగ్గర ఏర్పాటు చేసిన మెష్ ల వద్ద నిలిచే వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సంబందిత డిఈఈలకు, ప్రజారోగ్య అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

నగర ప్రజలు త్రాగునీటిని కాచి చల్లార్చుకొని త్రాగాలని, ఎక్కడైనా వర్షాల వలన సమస్యలు ఎదురైతే జిఎంసి కాల్ సెంటర్ 08632345103 కి కాల్ చేయవచ్చని కమిషనర్ తెలిపారు.

## సిఎమ్ రిలీఫ్ ఫండ్ ద్వారా నియోజక వర్గంలో 3.26 కోట్లు సాయం

○ మంత్రి నాదెండ్లమనోహార్



**తెనాలి5,(జర్నలిస్ట్ ఫైల్)** కూటమి ప్రభుత్వం నిరుపేద అనారోగ్య బాధితులకు ఆర్థిక భరోసాను కల్పిస్తూ అండగా ఉంటుందని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నియోజకవర్గంలో ఇప్పటి వరకు, 275,మందికి,3.26, కోట్లమేర,చెక్కుల పంపిణి చేశామని మంత్రి నాదెండ్ల మనోహార్ పేర్కొన్నారు. స్థానిక బోస్ రోడ్ లోని మంత్రి నాదెండ్ల మనోహార్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయానికి అర్హత సాధించిన,32 మందికి, 19,24, 524 రూపాయల విలువైన, చెక్కులను,మంత్రి నాదెండ్ల మనోహార్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా,నిరుపేద అనారోగ్య బాధితులకు, అందించే ఆర్థిక సహాయం, ఆకుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# లోకహితమైన విద్యను అభ్యసించాలి

○ అడిషనల్ యస్ పి హనుమంతు



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్టు ఫైల్)** : విద్యార్థులు లోకహితమైన విద్యను అభ్యసించి సమాజాభివృద్ధికి తోడ్పడాలని అడిషనల్ యస్ పి హనుమంతు తెలిపారు. ఈనెల 5వ తేదీన గుంటూరు లోని ఏసి కళాశాల అసెంబ్లీ మందిరంలో మానవత ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల సమ్మేళనం ను ఉద్దేశించి ప్రసంగించారు. సభకు మానవత చైర్మన్ పావులూరి రమేష్ అధ్యక్షత వహించారు.

అడిషనల్ యస్ పి హనుమంతు ప్రసంగిస్తూ క్రమశిక్షణతో, సంస్కారంతో కూడిన విద్యను విద్యార్థులు అధ్యయనం చేస్తూ విజ్ఞానవంతమైన భారతదేశాన్ని సాధించాలన్నారు. యువ సంపద గల భారతదేశంలో నైపుణ్యాలతో మానవ వనరులను అభివృద్ధి చేసుకుంటే వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి శారీరకంగా, మానసికంగా విద్యార్థులు అభివృద్ధి పదాన పయనించాలన్నారు. ఎన్ఎంఎం ఎస్ శిక్షణ శిబిరానికి హాజరైన 600 మంది విద్యార్థులకు 500 పేజీలతో కూడిన స్టడీ మెటీరియల్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. గుంటూరు జిల్లా పౌర సరఫరా శాఖాధికారి కె. శ్రీనివాస్ ప్రసంగిస్తూ విద్యార్థులు సమయ పాలన పాటిస్తూ ఇష్టపడి చదివి అత్యున్నత స్థాయికి ఎదగాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ లను శిక్షణ పొందుతున్న విద్యార్థులు అత్యధికులు సాధించే విధంగా కృషి చేస్తున్న మానవత సంస్థను అభినందించారు. ఎన్ఎంఎంఎస్ శిక్షణ ద్వారా పోటీ పరీక్షలకు పునాదులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మానవత కార్యదర్శి కె. సతీష్ , డైరెక్టర్లు ఉప్పల సాంబశివరావు, చావా లక్ష్మి సామ్రాజ్యం , కృష్ణ ప్రసాద్, అధ్యక్షులు కోటా శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్స్ గేరా ప్రకాష్, ఆది నారాయణ, జగదీష్, బాబు, రెహమాన్, బేతపూడి మంగారావు తదితరులు ప్రసంగించారు.

## అగస్తీశ్వర స్వామి దేవస్థానం కొత్త పాలక మండలికి బీజేపీ అభినందనలు



**గుంటూరు(జర్నలిస్టు ఫైల్) :** గుంటూరు నగరంలోని పురాతనమైన, వందల ఏళ్ల చరిత్ర గల పాతగుంటూరులోని శ్రీ గంగా పార్వతి సమేత అగస్తీశ్వర స్వామి దేవస్థానం కొత్త పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ చైర్మన్‌గా గాలి సతీష్ బాబు, వైస్ చైర్మన్‌గా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు రామకృష్ణ నియమితులయ్యారు. అలాగే ఎనిమిది మంది కమిటీ సభ్యులు నియామకం పొందారు.

ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లి, భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రత్యేకంగా పండుగ వేళల్లో అధిక సంఖ్యలో భక్తులు వచ్చే సందర్భాల్లో ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.


కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కె.వి. సుబ్బారావు, నేరెళ్ల మాధవరావు, ప్రధాన కార్యదర్శులు దేసు సత్యనారాయణ, భజరంగ్ రామకృష్ణ, మాజీ ప్రధాన కార్యదర్శి చరక్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు వంగిపురపు విమలాదేవి, కార్యదర్శి నారాయణరెడ్డి, దానబోయిన శివయ్య, మండల అధ్యక్షులు మల్లాల లక్ష్మణ్, రామకృష్ణ, పలకలూరి శ్రీనివాసు, గాయత్రి బెహరా, నాయకులు జితేంద్ర, తల్లం మనోజ్, బాబురావు, కారం శెట్టి రమేష్, సెక్షన్ కమిటీ సభ్యులు రామారావు, అరవింద్, బీజేపీ యువమోర్చ నాయకుడు యశ్వంత్, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

## సీఎం, డిప్యూటీ సీఎంల చిత్రపటాలకు పాలాభిషేకం



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో భాగంగా శనివారం ఆటో సోదరులకు రూ. 15 వేలు నగదును జమ చేశారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణంలోని కొత్తపేట 1,2 వార్డులలో ఆటో సోదరులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆటో డ్రైవర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2 వ వార్డు మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర (బాబి) శివాలయం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ సుఖమంచి గిరీబాబు, టౌన్ కమిటీ మెంబర్ తాడిగిరి సుధీర్, 2 వ వార్డు అధ్యక్షులు కట్ట దుర్గాప్రసాద్ ప్రధాన కార్యదర్శి ఫణిదపు మల్లేశ్వరరావు 1వ వార్డు అధ్యక్షుడు సైనాదం శ్రీనివాసరావు పూజల శ్రీనివాసరావు పెద్దబ్బాయి మంగళగిరి శ్రీనివాసరావు బండారు రమేష్ కొనిశెట్టి దుర్గారావు సజ్జ సాయి కుమార్ రాగవరపు గోపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ విగ్రహం నిమజ్జనోత్సవం



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో శనివారం శ్రీ కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి నిమజ్జనోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. అమ్మవారిని పూలతో, అలంకరించిన ఊరేగింపులో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ వీధులన్నీ అమ్మవారి జయజయధ్వానాలతో మార్మోగాయి. మేళతాళాలు, కనకతప్పట్ల సవ్వడులు వాతావరణాన్ని ఉత్సవమయం చేశాయి... ఈ సందర్భంగా మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్‌చందు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. . గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు నిమజ్జన ఏర్పాట్లను సమర్థంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని "జై కనకదుర్గమ్మ" అంటూ భక్తి జ్వాలలు రగిలించారు. గ్రామ యువత సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.. ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో గ్రామానికి సుభిక్షం, శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. నిమజ్జనోత్సవం అనంతరం భక్తులు అమ్మవారి నామస్మరణతో ముగ్ధులయ్యారు.

## హిందీపండితులకు సత్కారం



**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్)** దక్షిణ భారత హిందీ ప్రచార రథసారథులు బోయపాటి నాగేశ్వరరావు, సుభద్ర దేవి దంపతుల కృషి ఫలితమే హిందీ ప్రేమ మండలి మహావిద్యాలయమని, ప్రతి ఏటా వార్షికోత్సవ వేడుకలలో, హిందీ పండితులను సత్కరించుకోవడం ఒక ఆనవాయితీ అని, 23వ, వార్షికోత్సవ వేడుకలలో రావెల సాంబశివరావు పేర్కొన్నారు.

స్థానిక నాజరు పేటలోని హిందీ ప్రేమీ మండలి మహా విద్యాలయం ప్రాంగణంలో ఆదివారం హిందీ ప్రచార గురుపీఠ పురస్కార మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. రావెల సాంబశివరావు అధ్యక్షత వహించిన సభలో, తిరుపతి శ్రీ వెంకటేశ్వర విద్యాలయం హిందీ విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ నారాయణ, కాకినాడకు చెందిన విశ్రాంత హిందీ అధ్యాపకురాలు షేక్ కాసింబీలను ఘనంగా సత్కరించారు. సభలో పాల్గొన్న వక్తలు హిందీ భాష యొక్క ఆవశ్యకతను వివరించారు. హైస్కూల్ విద్యార్థి దశలో హిందీ భాష పై, పట్టు సాధించడం ద్వారా, ఉత్తర భారతదేశ, రాష్ట్రాలలో ఉన్నత విద్యల అధ్యయనానికి, ఉద్యోగ అవకాశాలకు నేర్చిన హిందీ భాష ఎంతగానో తోడ్పడుతుందన్నారు దక్షిణ భారత దేశంలో హిందీ భాష అభివృద్ధికి బోయపాటి నాగేశ్వరరావు సుభద్ర దేవి దంపతులు చేసిన, అవిరళ కృషిని స్మరించుకుంటూ,ఆ పుణ్య దంపతులకు ఘనంగా నివాళు లర్పించారు.

డాక్టర్ వెన్న వల్లభరావ్, డాక్టర్ ములుకుట్ల మంజుల తమ సుదీర్ఘ ప్రసంగాల్లో హిందీ భాష గొప్పతనాన్ని, నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. నాగళ్ళ దుర్గా రఘురాం సభకు వందన సమర్పణ చేశారు. ఈ విశేష కార్యక్రమంలో పలువురు హిందీ భాషా అభిమానులు, విద్యార్థినీ విద్యార్థులు, పాల్గొన్నారు. గురు పీఠం పురస్కార కమిటీ సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# గంజాయి కార్యకలాపాల్లో పాల్గొంటే పీడీ యాక్ట్ : గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్



**గుంటూరు(జర్నలిస్టు ఫైల్) :** జిల్లాలో గంజాయి కార్యకలాపాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టామని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, తరచూ ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించనున్నట్టు ఆయన హెచ్చరించారు.

ఆదేశాల మేరకు మంగళగిరి రూరల్ పోలీసులు 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, ఎనిమిది మంది నిందితులపై కేసు నమోదు చేశారు. వారిలో ఆరుగురిని అరెస్ట్ చేశారు. ఈ కేసు నంబర్ 439/2025, %టీణూ% చట్టం 1985లోని 8(%ౕ) తీ/ష 20(ఏ)(అఱ)(దీ%) సెక్షన్ల కింద మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో నమోదు అయింది.

అరెస్ట్ అయిన నిందితులు బేతపూడి చంద్రు (22, బేతపూడి గ్రామం), జొన్నలగడ్డ ఆనంద్ ఏ బొజ్జ (23, పెద్దవడ్లపూడి గ్రామం), బుల్లా రవి (24, బాప్టిస్ట్ పేట), కొండేటి తేజ ఏ తేజస్వి (23, ఆత్మకూరు గ్రామం), కంచర్ల చైతన్య (21, టిప్పర్ల బజార్), దూరు లక్ష్మణరావు (22, నిడమర్రు గ్రామం) గా గుర్తించారు. పరారీలో ఉన్నవారు సాత్విక్ (నవులూరు), నగేశ్ (నిడమర్రు)గా పోలీసులు తెలిపారు.

పోలీసులు నిందితుల వద్ద నుండి 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు పాడేరు ప్రాంతం నుండి కిలోకు రూ. 5000 చొప్పున గంజాయిని కొనుగోలు చేసి, మంగళగిరికి తీసుకువచ్చి 50 గ్రాముల చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఒక్కో ప్యాకెట్‌ను రూ. 500కి విక్రయించేవారని తేలింది.

ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమైన కొందరు యువకులు కూడా గంజాయి వినియోగంతో పాటు విక్రయంలో చేరారు. వారు %ఖూఖ% విశ్వవిద్యాలయం పరిసర ప్రాంతాల్లో యువత, విద్యార్థులకు గంజాయి విక్రయించేవారని పోలీసులు తెలిపారు. వచ్చిన లాభంలో కొంత వాటా ప్రధాన నిందితులకు ఇవ్వగా, మిగతా మొత్తాన్ని తమ వ్యసనాల కోసం ఖర్చు చేసేవారు.

సమీప కాలంలో 2 కిలోల గంజాయిని పాడేరు ప్రాంతం నుండి తెచ్చి భాగాలుగా విభజించి విక్రయించే క్రమంలో పోలీసులు ఆకస్మిక దాడి చేసి, ఆరుగురిని పట్టుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో సర్కిల్ ఇన్స్పెక్టర్ వై. శ్రీనివాసరావు, సబ్ఇన్స్పెక్టర్ చ. వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ అంకరావు, కానిస్టేబుళు రాము, సాగర్ బాబు పాల్గొన్నారు. గంజాయి సీజ్‌లో కృషి చేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# 6న జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల బహుకరణ

**గుంటూరు(జర్నలిస్టు ఫైల్):** స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల జిల్లా స్థాయి బహుకరణ కార్యక్రమం 6వ తేదీన జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అవార్డుల బహుకరణ కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతుందని చెప్పారు. జిల్లాకు 5 రాష్ట్ర స్థాయి అవార్డులు, 48 జిల్లా స్థాయి అవార్డులు వచ్చాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. వివరాలను స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర పోర్టల్ (https://sasa.ap.gov.in/)లో పొందుపరచడం జరిగిందని చెప్పారు. స్వచ్ఛ నగర, మండలాలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ పాఠశాలలు, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమలు మొదలైన వివిధ విభాగాలలో అవార్డులకు ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రోత్సాహక అవార్డులు – 2025కు, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల కింద స్వచ్ఛతా కార్యకలాపాలపై చేసిన ప్రశంశనీయ కృషిని గుర్తించడానికి ప్రభుత్వం అవార్డులను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందేనని అన్నారు. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, బహిరంగ ప్రదేశాలలో శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, RRR (తగ్గించటం, మళ్లీ ఉపయోగించడం, రీసైకిల్), సుస్థిర పద్ధతులలో కొత్త ప్రమాణాలను నిర్ణయించడం తదితర అంశాలలో అవార్డు గ్రహీతలు పని చేయడం జరిగిందన్నారు. అవార్డులను మొత్తం 17 కేటగిరీలలో ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని చెప్పారు. వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభను గుర్తించడానికి, అన్ని రంగాలలో ఉన్న వారి భాగస్వామ్యం పెంచుటకు స్వచ్ఛ సర్వేక్షణ అవార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. అక్టోబర్ 6న విజయవాడలో రాష్ట్రస్థాయి అవార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అన్నారు.

**అవార్డులు - అవార్డుల విభాగాలు**

**రాష్ట్రస్థాయి అవార్డులు** : స్వచ్ఛ మున్సిపాలిటీలలో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ (స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు ప్రత్యేక కేటగిరి), మంగళగిరి – తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ (ఒక లక్ష నుండి మూడు లక్షల జనాభా కేటగిరి), స్వచ్ఛ గ్రామ సంఘం కేటగిరీలో పొన్నూరు మండలం ములుకుదురు గ్రామం, స్వచ్ఛ అంగన్వాడి కేంద్రాలలో జొన్నలగడ్డ మెయిన్ అంగన్వాడి, స్వచ్ఛ రైతు బజార్ కేటగిరీలో చుట్టుగుంట రైతు బజార్.

**జిల్లాస్థాయి బహుమతులు:** స్వచ్ఛ మున్సిపాలిటీ విభాగంలో పొన్నూరు మున్సిపాలిటీ ,

**ఉత్తమ స్వచ్ఛత వారియర్స్ (పారిశుద్ధ్య కార్మికులు)**

గుంటూరు నగరపాలక సంస్థకు చెందిన కల్లా సుమలత , తెనాలి మున్సిపాలిటీకి చెందిన కత్తి దుర్గాప్రసాద్, పొన్నూరు మున్సిపాలిటీకి చెందిన వడ్డాది శ్రీనివాసరావు, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ చెందిన టి శివకోటేశ్వరరావు, డి రాము.

**ఉత్తమ స్వచ్ఛత గ్రీన్ అంబాసిడర్స్:** చేబ్రోలు గ్రామపంచాయతీకి చెందిన నల్లపాటి రాఘవమ్మ ,నందివెలుగు గ్రామపంచాయతీ చెందిన కాబోటు సాల్మన్ రాజు,వెంగళాయ పాలెం గ్రామపంచాయతీకి చెందిన చింతపల్లి జ్యోతి ,తుమ్మలపాలెం గ్రామపంచాయతీకి చెందిన ఉయ్యాల శివపార్వతి ,దుగ్గిరాల గ్రామపంచాయతీ కి చెందిన పోకూరి రూప.

**స్వచ్ఛత అంగన్వాడీలు :** మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆంజనేయ కాలనీ అంగన్వాడి కేంద్రం, గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వెంకట్రావుపేట అంగన్వాకేంద్రం, మేడికొండూరుకు చెందిన మేడికొండూరు అంగన్వాడి కేంద్రం, తెనాలికి చెందిన కొలకలూరు అంగన్వాడి కేంద్రం.

**ఉత్తమ స్వచ్ఛత ప్రభుత్వ కార్యాలయాలు:** పశ్చిమ గుంటూరులో ఏపీ సీపీడీసీఎల్ కార్యాలయం, జిల్లా పరిషత్ గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్యాలయం.

**ఉత్తమ స్వచ్ఛత పరిశ్రమలు (భారీ/ మధ్య తరహా):** గుంటూరుకు చెందిన హిందుస్థాన్ కోకోకోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్.

**ఉత్తమ స్వచ్ఛత పరిశ్రమలు (ఎం.ఎస్.ఎం.ఇ)**

గుంటూరుకు చెందిన ఎస్ ఎల్ జి కుమార్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ , భారతి కన్స్యూమర్ కేర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్.

**ఉత్తమ స్వచ్ఛ ఆసుపత్రులు:** మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల లాల్ బహదూర్ నగర్ లో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, పొన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రం లివట్టిచెరుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.

**స్వచ్ఛ పాఠశాలలు:** గుంటూరు పట్టణం ఆర్ నగర్ లో ఉన్న పీఎం సి హెచ్ స్కూల్ , ఏటి అగ్రహారం ల ఉన్న ఎస్.కె బిఎంఎం సి హెచ్ స్కూల్, మంగళగిరి మండలం నూతక్కిలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ ,ఎం పి ఎల్ హెచ్ స్కూల్, డబ్ల్యూ సి,తెనాలి మండలం నందివెలుగు జిల్లా పరిషత్ హై స్కూల్.

**ఉత్తమ స్వచ్ఛ గ్రామ పంచాయతీలు:** చేబ్రోలు, దుగ్గిరాల , తుమ్మపాలెం (ప్రత్తిపాడు),నందివెలుగు (తెనాలి) ,పేరేచర్ల (మేడికొండూరు).

**ఉత్తమ స్వచ్ఛ స్లమ్ లెవెల్ ఫెడరేషన్:** సందిగుంట మహిళా స్లమ్ సమాఖ్య (గుంటూరు), అంబేద్కర్ కాలనీ మహిళ స్లమ్ సమాఖ్య (పొన్నూరు), సిద్ధి వినాయక నగర్ మహిళా స్లమ్ సమాఖ్య (పొన్నూరు).

**ఉత్తమ స్వచ్ఛ గ్రామ సంఘాలు:** చిన్న పాలెం (దుగ్గిరాల) ,వల్లభాపురం (కొల్లిపార) ,పొన్నెకల్లు (తాడికొండ) లేమల్లెపాడు (వట్టిచెరుకూరు).

**ఉత్తమ స్వచ్ఛ బస్ స్టేషన్:** గుంటూరు బస్ స్టేషన్

**ఉత్తమ స్వచ్ఛ ఎన్జీవో:** కమ్యూనిటీ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, ఎన్జీవోస్ కాలనీ, గుంటూరు, జిల్లా అర్బన్ సమాఖ్య, మెప్మా, గుంటూరు నగర పాలక సంస్థ.

**ఉత్తమ స్వచ్ఛ హాస్టల్ :** సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహం, ఎల్.ఎం. హెచ్ కాంపౌండ్, గుంటూరు, ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం, గుంటూరు , పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి గృహం, మైనారిటీ సంక్షేమం, ఆనంద పేట, గుంటూరు , ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం, గుంటూరు.

**ఉత్తమ స్వచ్ఛ గురుకుల పాఠశాల :** డా. బి. ఆర్. అంబేద్కర్ బాలుర గురుకులం, అడవి తక్కెళ్ళపాడు, గుంటూరు గ్రామీణ. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, అవార్డు గ్రహీతలు, ప్రజలు పాల్గొంటారని చెప్పారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

# ‘పీహెచ్‌సీ వైద్యుల సంఘం’లో చీలిక !

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** పీజీ మెడికల్ ఇన్-సర్వీస్ కోటా పెంపుపై గత కొద్ది రోజులుగా పీహెచ్సీ వైద్యుల సంఘం చేస్తున్న ఆందోళనపై పీహెచ్సీ వైద్యుల్లోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. పీహెచ్సీ వైద్యుల సంఘం నేతలు ఏకపక్షంగా, అర్ధరహితంగా ఆందోళన కొనసాగిస్తున్నారంటూ అనేక మంది వైద్యులు ఆందోళన నుంచి స్వచ్చంధంగా తప్పుకుని విధుల్లోకి చేరి సేవలందించేందుకు సిద్దమవుతున్నారు. ఈ విధంగా విధుల్లో చేరేందుకు సిద్దమైన ఓ వర్గం వైద్యులు, తాము విధుల్లో చేరేందుకు సిద్దంగా ఉన్నామని, తమకు మద్దతుగా నిలవాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం నేతలతో ఆదివారం చర్చించారు.

**పీజీ ఇన్‌సర్వీస్ కోటా-20% సీట్ల కేటాయింపుకు ప్రభుత్వ అంగీకారం :** పీహెచ్సీ వైద్యుల డిమాండ్ల నేపథ్యంలో పీజీ ఇన్‌సర్వీస్ కోటాలో ఈ ఏడాదికి 20% సీట్లు కేటాయించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆయన ఆదివారం విజయవాడలోని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కార్యాలయంలో ఆందోళనలో ఉన్న పీహెచ్సీ వైద్యుల సంఘం ప్రతినిధులతో చర్చించారు.

వీరపాండియన్ మాట్లాడుతూ,"ప్రభుత్వం 15% కోటాను 20%కు పెంచుతూ సానుకూల నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు త్వరలో జారీ అవుతాయి. వెంటనే విధుల్లో చేరాలని కోరుతున్నాను," అని పేర్కొన్నారు. అయితే, ఈ కోటాను 2030 వరకు కొనసాగించాలని వైద్యులు పట్టుబడగా, తదుపరి సంవత్సరాల్లో ఈ కోటాను ఎలా అమలు చేయాలన్న దానిపై సమగ్రంగా అధ్యయనం చేసి, విధానపరమైన నిర్ణయాన్ని వచ్చే నెలలోగా తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ ఏడాది నవంబరు నుంచి 2027 నవంబరు మధ్య కలిపి 1,089 మంది పీజీలు తిరిగి విధుల్లోనికి వస్తారు. వీరు జిల్లా, ప్రాంతీయ, సామాజిక, బోధనాసుపత్రుల్లో నియామకాలు చేపట్టినప్పుడు స్పెషాలిటీ వైద్యులుగా చేరతారు. అందుకు తగ్గ ఖాళీలు ఉండని పరిస్థితి ఉత్పన్నం అవుతోంది. ఈ పరిస్థితుల్లో ఇన్ -సర్వీస్ కోటా ఎలా ఉండాలన్న దానిపై చర్చించేందుకు తగిన వ్యవధి అవసరం. వైద్యులు అర్థం



పీహెచ్సీ వైద్యుల సంఘంతో చర్చిస్తున్న ఆరోగ్య శాఖ కమీషనర్ వీరపాండియన్

చేసుకోవాలి అని కోరినప్పటికీ, పీహెచ్సీ వైద్యుల సంఘం నేతలు నిర్ణయాన్ని తిరస్కరిస్తూ ఆందోళన కొనసాగిస్తామని చెప్పి అక్కడి నుంచి నిష్క్రమించారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని తిరస్కరించడం సమంజసం కాదని వైద్యుల ఆవేదన : చర్చలకు వెళ్లిన పీహెచ్సీ వైద్యుల సంఘం నేతల తీరుపై వైద్యులు తీవ్ర ఆగ్రహం, అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు "ఈ ఏడాదికి 20% సీట్లు కేటాయింపునకు ప్రభుత్వం అంగీకారం తెలిపిందని,అందుబాటులో 103 పోస్టులు ఉంటే,258 మందికి ప్రయోజనం కలిగించిందని అయినప్పటికీ రానున్న సంవత్సరాలపై ఇప్పుడే నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేయడం అర్ధరహితం అని పీహెచ్చీ వైద్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రానున్న సంవత్సరాల ఇన్‌సర్వీస్ కోటా భవిష్యత్తుపై రాబోయే నెలలోనే విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం అంత స్పష్టంగా, సమంజసంగా పేర్కొన్నప్పటికీ, ఏదో కొంపలు ఇప్పుడే మునిగిపోతున్నట్లుగా ఆందోళన కొనసాగిస్తామని చెప్పడం మూర్ఖత్వంగా వైద్యులు విమర్శిస్తున్నారు. కేవలం అనుభవరాహిత్యం , ప్రభుత్వ విధి విధానాలపై అవగాహన లేకపోవడం, పీహెచ్సీ వైద్యుల సంఘానికి సరైన నిర్మాణం లేని కారణంగా చర్చలకు వెళ్లిన సంఘం నేతలు మూర్ఖమైన ప్రకటన చేశారని, ఈ ప్రకటనతో తమకు సంబంధం లేదని , తాము ఆందోళన విరమించేందుకు సిద్ధంగా ఉన్నామని ఓ వర్గం వైద్యులు విభేదిస్తూ ప్రకటనలు చేస్తున్నారు.

**ప్రభుత్వ నిర్ణయం అత్యంత సమంజసంగా ఉంది : ఏపీ ప్రభుత్వ వైద్యుల సంఘం :** రాష్ట్రంలో వివిధ విభాగాల ప్రభుత్వ వైద్యులకు సంఘాలు ఉన్నప్పటికీ, ఈ సంఘాలన్నింటికీ కేంద్రీకృత సంఘంగా వ్యవహరించే ‘ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వవైద్యుల సంఘం’ రాష్ట్ర కమిటీ దృష్టికి పీహెచ్సీ వైద్యుల సంఘం వైఖరిని అసంతృప్త పీహెచ్సీ వైద్యులు ఆదివారం తీసుకువెళ్ళారు. ప్రభుత్వ నిర్ణయం తమకు సంతృప్తి కలిగించిందని, ఇక తమకు ఆందోళనలో పాలు పంచుకోవడం ఇష్టం లేదని, తాము విధుల్లో చేరుతామని, తమకు మద్దతుగా నిలవమని కోరారు. దీనిపై స్పందించిన ఏపీ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర కమిటీ... తాము జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనిస్తూనే ఉన్నామని, మాకున్న అనుభవం మేరకు, ప్రభుత్వ నిర్ణయం అత్యంత సానుకూలంగా, సమంజసంగా ఉందని భావిస్తున్నామని పేర్కొన్నారు. సమంజసమైన నిర్ణయాలకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

ఇటీవలే ప్రధానమంత్రి మోదీ , మరో పది వేల ఎంబీబీఎస్ సీట్లు, ఆరు వేల పీజీ సీట్లు పెంపుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారని , అదే జరిగితే ప్రభుత్వం అందిస్తున్న ఈ 15%-20% సీట్లతోనే పీజీ ఇన్ సర్వీస్ కోటా సీట్లు భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. రానున్న సంవత్సరాల్లో ఈ ఇన్ సర్వీస్ సీట్ల కేటాయింపుకు సంబంధించిన ఈ విషయాలన్నింటిని సమగ్రంగా అధ్యయనం చేసేందుకే ప్రభుత్వం నెల గడువు కోరినట్లుగా తాము భావిస్తున్నామని, ఇందులో తప్పేమీ లేదని లేదన్నారు. మనం డిమాండ్ చేశామనో, ఆందోళన చేశామనో ... ప్రభుత్వం సమగ్రంగా అధ్యయనం చేయకుండా నిమిషాల వ్యవధిలో నిర్ణయం ఎప్పుడూ తీసుకోదని, ప్రతి డిమాండ్ పై ప్రభుత్వం సమగ్రంగా అధ్యయనం చేసి భవిష్యత్తు పరిణామాలు అంచనా వేసి నిర్ణయం తీసుకుంటారని, ఇవ్వన్ని అనుభవంతోనే అర్థమవుతాయని అన్నారు .

పీజీ మెడికల్ ఇన్-సర్వీస్ కోటా పెంపుపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవ తీసుకుని... ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో చర్చలు జరిపి, 15%కు బదులు 20% సీట్లను పీజీ ఇన్ సర్వీస్ కోటాలో కేటాయించేందుకు అంగీకారం తెలిపారు. కేవలం మంత్రి చొరవ కారణంగానే ఈ పెంపు సాధ్యమైంది. ఇటువంటి సందర్భంలో సానుకూల నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు, వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు ధన్యవాదాలు తెలపడం పరిపక్వతగా ఉంటుందని ‘ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం’ రాష్ట్ర నేతలు అభిప్రాయపడ్డారు.

**103 పోస్టులకు పైగా - 258 మందికి ప్రయోజనం : కమిషనర్ వీరపాండియన్**

ఇన్‌సర్వీస్ కోటా అమలుపై నిపుణుల కమిటీ చేసిన అధ్యయనంలో బోధనాసుపత్రుల్లో 100 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు, సెకండరీ హెల్త్ డైరెక్టరేట్‌లో మూడు పోస్టులు మాత్రమే ఉన్నట్లు తేలిందని అధికారులు పేర్కొన్నారు. అయితే వైద్యుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించి 15% బదులు 20% కోటాను అమలుచేస్తోంది. దీంతో ఈ ఏడాది 103 పోస్టులకు బదులు 258 మంది వైద్యులు లబ్ధి పొందనున్నారు.

రోగులకు వైద్యసేవలు నిరంతరంగా అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యమని వీరపాండియన్ స్పష్టం చేశారు. "భవిష్యత్తులో ఖాళీ అయ్యే పోస్టుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ఇన్‌సర్వీస్ కోటా అమలు చేయాలని నిపుణుల కమిటీ సిఫార్సు చేసింది. మొదట 7 క్లినికల్ స్పెషాల్టీల్లో 15% కోటా కింద సీట్లు ఇవ్వాలని నిర్ణయించినా, వైద్యుల విజ్ఞప్తి మేరకు దానిని 20%గా మార్చాం," అని వివరించారు.

**డైరెక్ట్ పీజీ వైద్యుల అవకాశాలపై ప్రభావం :** ఇన్‌సర్వీస్ కోటా పెంపుతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు చేయాలనుకునే డైరెక్ట్ పీజీ వైద్యులకు అవకాశాలు తగ్గుతున్నాయని వీరపాండియన్ పేర్కొన్నారు. "వైద్యుల నియామక నోటిఫికేషన్లలో ఇన్‌సర్వీస్ కోటా వివరాలు పొందుపరచలేదు. టైం బౌండ్ పదోన్నతులు, ట్రైబల్ అలవెన్స్, నోషనల్ ఇంక్రిమెంట్లపై ప్రత్యేక కమిటీ ఏర్పాటైంది," అని తెలిపారు.

## కురుపాం, అనంతపురం ఘటనలపై సీఎం చంద్రబాబు సమీక్ష



○ మంత్రులతో, అధికారులతో టెలిఫోన్ ద్వారా చర్చ - తక్షణ చర్యలకు ఆదేశాలు

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలో చోటుచేసుకున్న రెండు సున్నితమైన ఘటనలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సత్వరంగా స్పందించారు. కురుపాం గిరిజన బాలికల గురుకులంలో విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణితో సీఎం టెలిఫోన్ ద్వారా మాట్లాడారు.

పదుల సంఖ్యలో విద్యార్థులు ఆకస్మికంగా అనారోగ్యానికి లోనవ్వడంతో అక్కడి పరిస్థితిని ముఖ్యమంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారికి సమీపంగా మంత్రి సంధ్యారాణి వెళ్లి పరిస్థితి తెలుసుకోవాలని సీఎం ఆదేశించారు. అలాగే పార్వతీపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్‌తో పాటు గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు సందర్శిస్తున్నట్లు మంత్రిని సీఎం కు వివరించారు.

ఇక అనంతపురంలో శిశు సంరక్షణ కేంద్రంలో పసిబిడ్డ మృతి చెందిన ఘటనపై కూడా సీఎం చంద్రబాబు మంత్రి సంధ్యారాణితో మాట్లాడారు. రెండు ఘటనలపైనా సమగ్ర విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.

ప్రజల ఆరోగ్యం, భద్రతకు ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేసినట్లు సమాచారం.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం కృషి



○ నోబుల్ టీచర్స్ అసోసియేషన్

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు తెలిపారు.

గత ఆరు సంవత్సరాలుగా శాశ్వత స్థానం లేకుండా పనిచేస్తున్న 1200 మంది లాంగ్వేజ్ పండిట్ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం మెమో నెం. 14 జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న పదోన్నతులు లభించడంతో ఆ ఉపాధ్యాయుల్లో ఆనందం నెలకొన్నదని వారు పేర్కొన్నారు.

అలాగే, తమ స్వస్థలాల నుండి దూరంగా విధులు నిర్వహిస్తూ కుటుంబాలనుంచి వేరుగా ఉన్న సుమారు 500 మంది ఉపాధ్యాయులకు అంతర్ జిల్లా బదిలీలు అమలు చేయడం ప్రభుత్వానికి మరో పాజిటివ్ అడుగు అని తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమం దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని, తాజాగా వెలువడిన రెండు జీవోలు (పదోన్నతులు, బదిలీలు) ఉపాధ్యాయ సమాజానికి ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తారని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కొండూరు శ్రీనివాసరాజు, బొనిగల హైమారావు స్పష్టం చేశారు.

## నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయం ఘనంగా ప్రారంభం



గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్): నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గుంటూరు జిల్లా శాఖ నూతన కార్యాలయం గుంటూరు నగరంలోని కలెక్టరేట్ రోడ్, అంకమ్మనగర్ 2వ లైన్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యాలయాన్ని మాజీ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుడు డాక్టర్ ఏ.ఎస్. రామకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పడిన కొద్ది కాలంలోనే అనేక ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిందని తెలిపారు. ముఖ్యంగా గత ఆరు సంవత్సరాలుగా డీఈఓ పూల్‌లో ఉన్న 1200 మంది భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు కల్పించడం, మున్సిపల్ మేనేజ్మెంట్‌లో 4400 కొత్త పోస్టులు మంజూరుకు కృషి చేయడం వంటి అంశాలు ఎన్టీఏ చురుకైన పాత్రను చూపుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఏ బలమైన సంఘంగా ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు మాట్లాడుతూ, సంఘ నిర్మాణంలో భాగంగా కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఇటీవల జరిగిన డీఎస్సీ-2025 ఉపాధ్యాయ బదిలీలు పారదర్శకంగా జరగడంలో ఎన్టీఏ ప్రముఖ పాత్ర వహించిందని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎన్టీఏ చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో సంఘంలో చేరి దాన్ని బలోపేతం చేయాలని కోరారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను విని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తోందని, గత ప్రభుత్వం కాలంలో ఉపాధ్యాయులు మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, నూతన ప్రభుత్వం బకాయిలు చెల్లించడం ప్రారంభించిందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ ఖలీల్, జిల్లా అధ్యక్షుడు పి. సాయి విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి ఎన్. భాస్కరరావు, ఆర్థిక కార్యదర్శి ఎన్. నాగశేషు, జిల్లా ఉపాధ్యక్షురాలు జి. సుశీల మాధవి, అసోసియేట్ అధ్యక్షుడు పి. లలితబాబు, జిల్లా నాయకులు హనుమంతరావు, పి. చెంచయ్య, నగర శాఖ అధ్యక్షుడు కె. వీర రాఘవులు, ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాసరావు, ఆర్థిక కార్యదర్శి షేక్ రషీద్, నగర శాఖ నాయకులు టి. రవి, కె. వేణుగోపాల్, ఎ. హరగోపాల్, షేక్ సుభాని, పల్నాడు జిల్లా కార్యదర్శి కూరపాటి రాజా, ఆర్‌యుపీపీ జిల్లా అధ్యక్షుడు పి. సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబంగా విజయనగరం ఉత్సవాలు ఆరంభం

**విజయనగరం టౌన్, కోట (జర్నలిస్ట్ ఫైల్):** విజయనగరం సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబంగా విజయనగరం ఉత్సవాలు ఆదివారం ప్రారంభం అయ్యాయి. పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద జెండా ఊపి ఉత్సవ ర్యాలీని హెూం మంత్రి అనిత, మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు పూసపాటి అతిధి విజయలక్ష్మి గజపతిరాజు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావులు ప్రారంభించారు. ఉత్సవ ర్యాలీ జానపద కళలతో కనువిందు చేస్తూ, కళా రూపాలతో మైమరిపింప జేస్తూ, విచిత్ర వేషధారణలతో ఆకట్టుకుంటూ విజయనగర ఉత్సవ శోభాయాత్ర శోభాయమానంగా జరిగింది. అనంతరం కోట వద్ద ప్రముఖులు ఆసీనులై కళా రూపాలను తిలకించారు. ఈ ర్యాలీలో స్వాగత శకటం, రోలర్ స్కేటరస్, పైడితల్లి అమ్మవారి కలశాలు, తప్పెటగుళ్లు, థింసా డాన్స్, పులి వేషాలు, విచిత్ర వేషాలు, రోలర్ స్కేటర్స్, ఆగమ



పండితుల బృందం, విజయనగరం వైభవం, కేరళ వాయిద్యాలు, కర్ర సాము, అడుగుల బొమ్మలు, కొమ్ము కోయ డాన్స్, బిందెల డాన్స్, గరగల డాన్స్, చెక్క భజన, గంగిరెద్దులు, జముకుల బృందం, కాళీమాత డాన్స్, ఎన్సీసీ కాడేట్స్ మార్చ్, కోలాటం, క్రీడా సంఘాలు మరియు క్రీడాకారులు, అంగన్వాడి సిబ్బంది, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.., ఎస్.హెచ్.జి.గ్రూప్స్ తదితర బృందాలు ర్యాలీలో అలరించాయి. ఈ సందర్భంగా విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకొనేందుకు ఇటువంటి పండుగలు దోహదం చేస్తాయనున్నారు. నేటి తరానికి సంప్రదాయాలు, కళలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. జానపద కళలను, కళాకారులను ఆదుకునేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతో అవసరం అని అన్నారు. పైడితల్లి అమ్మవారు జిల్లా ప్రజలందరినీ చల్లగా చూడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, మార్క్ఫెడ్ చైర్మెన్ కర్రోతు బంగారురాజు, డిసిసిబి చైర్మెన్ కిమిడి నాగార్జున, జెసి ఎస్. సేధు మాధవన్ తదితర ప్రముఖులు, కూటమి పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## 7న రాష్ట్రస్థాయి ధర్నా : ఫ్యాప్టో ప్రకటన

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్నఅనేకసమస్యలసాధనతో పాటు బోధనేతర పనులకు ఉపాధ్యాయులకు వినియోగిస్తుండటాన్ని నిరసిస్తూ ఈనెల 7న విజయవాడలో రాష్ట్ర స్థాయి ధర్నా నిర్వహించనున్నట్లు ఫ్యాప్టో ప్రకటించింది. ఈ ధర్నాకు వేలాదిగా తరలిరావాలని ఉపాధ్యాయుల కు పిలుపునిచ్చింది. విజయవాడ హనుమాన్‌పేట లోని ఎస్టియు భవన్‌లో ఆదివారం ఎపి ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య( ఫ్యాప్టో) నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా "పోరుబాట" వాల్‌పోస్టర్‌ను. ఫ్యాప్టో ఛైర్మన్ ఎల్ సాయి శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ ఎస్ చిరంజీవి, డిప్యూటీ సెక్రటరీ జనరల్, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లుఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 11వ పిఆర్‌సి గడువు ముగిసి రెండేళ్లయినా నేటికీ 12వ వేతన సవరణ సంఘాన్ని నియమించకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లలో ఆందోళన నెలకొందన్నారు. పిఆర్‌సి ఛైర్మన్‌ను నియమించే ప్రక్రియ ఆలస్యమవుతున్న నేపథ్యంలో తక్షణమే 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి విముక్తి కల్పించాలన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలనే డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన 4 డిఎలు పెండింగ్‌లో ఉన్నాయని తక్షణమే డిఎ బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఇహెచ్ఎస్, మెడికల్ రీ ఎంబర్స్‌మెంట బిల్లుల విషయంలో సమస్యలు లేకుండా పరిష్కరించాలని, విద్యాశక్తి కార్యక్రమం ఐచ్ఛికం అని చెబుతూనే మరొక వైపు బలవంతంగా అమలు చేసే విధానాన్ని ప్రభుత్వం విడనాడాలన్నారు. పంచాయతీరాజ్ యాజమాన్యంలో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు తక్షణమే చేపట్టాలని, కలెక్టర్ పూల్ ద్వారా వెంటనే పోస్టింగ్‌లివ్వాలన్నారు. గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూల్స్, సొసైటీలకు 62 సంవత్సరాలకు ఉద్యోగ విరమణ వయస్సును పెంచాలన్నారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే ఈనెల 8నుంచి బోధనేతర పనులను బహిష్కరిస్తామని చెప్పారు.

## ‘గాడిదలు కాస్తున్నారా?’.. ప్రభుత్వంపై రెచ్చిపోయిన జగన్

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. "చంద్రబాబు.. పాలనలో మీ నిర్లక్ష్యం, మీ అలసత్వం కారణంగా ఇవాళ పేద విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారు. అయినా మీకు కనికరం కూడా లేదు. పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం బాలికల గిరిజన గురుకుల పాఠశాలలో కలుషిత నీరు తాగడం వల్ల పచ్చకామెర్లు సోకి 4రోజుల వ్యవధిలోనే ఇద్దరు బాలికలు ప్రాణాలు కోల్పోయారు. మరెంతో మంది తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. రాష్ట్ర ప్రభుత్వానికి, మీ పరిపాలనకు ఇది సిగ్గుచేటు వ్యవహారం కాదా?. 611 మంది చదువుతున్న స్కూల్లో ఇంత జరుగుతున్నా అసలు పట్టించుకోరా?. ఒక ప్రభుత్వం స్పందించాల్సిన తీరు ఇదేనా?. ముఖ్యమంత్రిగా మీరు, ఇంతమంది మంత్రులు ఉండి గాడిదలు కాస్తున్నారా?. గిరిజన బాలికలు, పేద పిల్లలు అంటే అంత చులకనా?. ఒక్క పార్వతీపురం మన్యం జిల్లాలోనే ఒక్కఏడాదిలో 11 మంది విద్యార్థులు అనారోగ్యంతో మరణించినా మీరు కళ్లుమూసుకున్నమాట వాస్తవం కాదా? ఈ మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే చంద్రబాబు.

పేదల తలరాతను మార్చేది చదువేనని మేం నమ్మి,



అమ్మఒడి సహా ఎన్నో సంస్కరణలు తెస్తూ నాడు-నేడు పనుల ద్వారా ఆ స్కూళ్లను దేవాలయాలుగా మార్చాం. కరెంటు, లైట్లు, ఫ్యాన్లు, ఫర్నీచర్, డిజిటల్ ప్యానెళ్లు, తాగునీరు, మరుగుదొడ్లు సహా 11 రకాల మౌలిక సదుపాయాలను కల్పించాం. పిల్లలు అనారోగ్యానికి గురికాకుండా రక్షిత తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు పెట్టాం. మా ప్రభుత్వ హయాంలో నిరంతర సమీక్ష, పర్యవేక్షణ ద్వారా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక, మీ సుపుత్రుడు విద్యాశాఖను చేపట్టిన తర్వాత, ప్రైవేటు వ్యక్తుల లాభాలకోసం వారితో చేతులు కలిపి, క్రమంగా ప్రభుత్వ విద్యాసంస్థలను నాశనం చేసుకుంటూ వచ్చారు. మా ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలకు వచ్చిన మంచి పేరు ప్రతిష్టలను దెబ్బతీశారు. ఇంగ్లీష్ మీడియంను, సీబీఎస్ఈ నుంచి ఐబీదాకా ప్రయాణాన్ని, టోఫెల్ క్లాసులు, 8వ తరగతి వారికి ట్యాబులు, సబ్జెక్ట్ టీచర్స్ కాన్సెప్ట్‌ను, రోజుకో మెనూతో పెట్టే మధ్యాహ్న భోజనం, గోరుముద్ద వీటన్నింటినీ నాశనం చేశారు. మీ దుర్మార్గాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 5 లక్షల మంది విద్యార్థులు ఇప్పుడు తగ్గిపోయారు. ఆర్వోప్లాంట్లు రిపేరు వస్తే వాటిని పట్టించుకునే నాథుడే లేడు. హాస్టళ్లలో విషాహారం కారణంగా మరణాలు సంభవించడమో, ఆస్పత్రుల పాలవడమో పరిపాటిగా మారింది. ఇలాంటి మీ నిర్లక్ష్యమే ఇవాళ కురుపాం ఆశ్రమ పాఠశాలలో గిరిజన బాలికల ఉసురు తీసింది. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఆ కుటుంబాలకు క్షమాపణ చెప్పాలి. ఇప్పటికైనా కళ్లు తెరిచి, వెంటనే పిల్లల ఆరోగ్యం పట్ల, వారి బడుల్లో వసతులపట్ల శ్రద్ధ పెట్టాలి. మరణించిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం తక్షణమే అందించాలని డిమాండ్ చేస్తున్నాను. ఎందుకంటే ఇది ప్రభుత్వం చేసిన తప్పిదం కాబట్టి" అని ఎక్స్ వేదికగా జగన్ డిమాండ్ చేశారు.

## భాషా పండితుల పదోన్నతులపై హర్షం



○ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపల్లి విజయ్ భాస్కర్

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్ర వ్యాప్తంగా డీఈఓ పూల్‌లో ఉన్న 1209 మంది భాషా పండితులను తెలుగు స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు ఇవ్వడం హర్షనీయం అని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపల్లి విజయ్ భాస్కర్ తెలిపారు.

ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాలుగా శాశ్వత స్థానాలు లేక ఇబ్బందులు ఎదుర్కొన్న భాషా పండితులకు ఈ పదోన్నతులు సంతోషాన్ని తెచ్చాయని చెప్పారు. గతంలో వారిని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నియమించగా, ఇప్పుడు అదే పోస్టులో కొనసాగుతూ తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి ఇవ్వడం ఆనందదాయకమని పేర్కొన్నారు.

ఈ నిర్ణయానికి సహకరించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజుకు ధన్యవాదాలు తెలిపారు. భాషా పండితుల సమస్య పరిష్కారం కోసం ఎస్ఎల్‌టిఎ నేతలతో కలిసి శశిధర్‌ను కలిసిన సమయంలో ఇచ్చిన హామీ ఫలితంగానే ఈ పదోన్నతులు సాధ్యమయ్యాయని ఆయన గుర్తుచేశారు.

## ఫ్యాప్టో ధర్నాకు ఫోర్టో సంపూర్ణ మద్దతు

**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్):** ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు, బోధనేతర కార్యక్రమాల నియంత్రణతో పాటు విద్యారంగ సమస్యల పరిష్కారం, ఆర్థిక పరమైన ప్రయోజనాల సాధన కోసం అక్టోబర్ 7న విజయవాడ ధర్నాచౌక్‌లో ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు ఫోర్టో సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఫ్యాప్టో ఆహ్వానం మేరకు ఈ ధర్నాలో తమ సంఘం కూడా పాల్గొంటుందని ఫోర్టో చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రటరీ జనరల్ అంకాల కొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యా సిబ్బందికి అన్యాయంగా ఉన్న విధానాలను సవరించాలనే డిమాండ్‌తో ఈ ఉద్యమానికి మద్దతుగా నిలుస్తున్నామని వారు పేర్కొన్నారు.

## టెట్ పరీక్ష ఉత్తీర్ణత నుండి మినహాయింపు ఇవ్వాలి



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** అవసరమైన విద్యార్హతలతో, నిబంధనల ప్రకారం ఉపాధ్యాయ ఉద్యోగాలు పొంది సర్వీస్‌లో కొనసాగుతున్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష ఉత్తీర్ణత నుండి మినహాయింపు ఇవ్వాలని సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్.జీ.టి.ఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు కొక్కెరగడ్డ సత్యం ప్రభుత్వాన్ని కోరారు. ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, విద్యా హక్కు చట్టం%-%2010 ప్రకారం కొత్తగా నియమించబడే ఉపాధ్యాయులకు టెట్ అర్హత తప్పనిసరి చేసినప్పటికీ, ఇప్పటికే విధివిధానాల ప్రకారం నియమించబడి సేవలందిస్తున్న ఉపాధ్యాయులపై అదే నిబంధనను అమలు చేయడం అన్యాయం అవుతుందని పేర్కొన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు సివిల్ అప్పీల్ నంబర్ 1385/2025లో, సెప్టెంబర్ 1న ఇచ్చిన తీర్పు ప్రకారం, ఐదు సంవత్సరాల సర్వీస్ మాత్రమే మిగిలినవారిని తప్ప మిగతా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు 2027 ఆగస్టు 31లోపు టెట్ పరీక్షలో ఉత్తీర్ణులు కావాల్సిన అవసరం ఉందని పేర్కొంది. లేనిపక్షంలో ఉద్యోగం కోల్పోయే పరిస్థితులు తలెత్తవచ్చని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 25 లక్షల ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులు ఈ తీర్పుతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, వారిలో భయాందోళనలు నెలకొన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ అంశంపై స్పందించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ ఉత్తీర్ణత నుండి మినహాయించే దిశగా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467